ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 2 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 98 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం



# తెలంగాణకు మరణశాసనం రాసిన కెసిఆర్, హరీష్ రావు



### గోదావరి మిగులు జలాలపై ఎపికి అనుకూలంగా నిర్ణయం
### రాష్ట్ర నీటి హక్కులు కాపాడడంలో కెసిఆర్ పూర్తిగా విఫలం
### కాళేశ్వరంతో లక్షకోట్లు వృధా చేసిన కెసిఆర్
### అది పూర్తి చేయాలంటే మరో 50వేల కోట్లు ఖర్చు చేయాలి
### మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జులై 1:**

తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాష్ట్రానికి చెందిన నీటిహక్కులు కాపాడటంలో రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాడుతూనే ఉంటామని చెప్పారు. ప్రజాభవన్‌లో 'గోదావరి–బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ప్రజాభవన్ లో బనకచర్ల ప్రాజెక్టు పైనా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారు. రాష్ట్ర నీటి హక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారు. కానీ వాళ్లే నష్టం చేశారు. 811 టీఎంసీల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని.. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని 2015లో సంతకం చేశారు. 2015లో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయి. కృష్ణా పరివాహక ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ దక్కాలి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి వచ్చింది. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. నీళ్ళకు తెలంగాణ ప్రజలకు అనుబంధం ఉంది.. నీళ్లలో జరిగిన అన్యాయం పైనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది.. నీళ్ల విషయంలో



## పాశమైలారం ఘటనపై
# సీఎం సీరియస్



### ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకోండి
### ఇకముందు ఇలా జరక్కుండా చర్యలు తీసుకోండి
### గతంఓ ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి
### ప్రమాదస్థలిని పరిశీలించి....అధికారులతో సిఎం సమీక్ష

సంగారెడ్డి,జూలై1 పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవా లన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు.



### భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
# రెవెన్యూ సదస్సులు

### దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం
### రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

### మూడేళ్లకే అది కాస్తా కూలేశ్వరంగా మారింది
### నీళ్ల ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు
### నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



# తెలంగాణకు మరణశాసనం రాసిన కెసిఆర్, హరీష్ రావు

అందరిదీ ఏకాభిప్రాయమే.. తెలంగాణ హక్కులు కాపాడాలనేది మా ఆలోచన అన్నారు. అయితే, కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుది బండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇక, కృష్ణా నదిలో 811 టీఎంసీలలో 299 టీఎంసీలు తెలంగాణకు చాలు అని కేసీఆర్ సంతకం చేసి వచ్చిండు అని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. అప్పుడు కూడా మేం అభ్యంతరం వ్యక్తం చేశాం.. పరివాహక ప్రాంతాన్ని బట్టి నీటి కేటాయింపులు చేయాలని మేం వాదించాం.. 2020లో కూడా 299 టీఎంసీలు చాలు అని చెప్పారు.. కేసీఆర్, హరీష్ రావులు నీటి కేటాయింపులు సాధించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. కేంద్రానికి కూడా శాశ్వత పరిష్కారం ఇవ్వాలని ముందుకు రాలేదు.. కేసీఆర్ తన దాహం తీర్చుకోవడానికి.. కాళేశ్వరం పేరుతో అంచనాలు మార్చాడని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి షేప్ రావాలంటే.. ఇంకో 50 వేల కోట్లు కావాలి.. లక్ష కోట్లు ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు .. 7 వేల కోట్ల కరెంట్ బిల్లులు అయ్యాయి.. మరో 118 టీఎంసీల నీటిని సముద్రంలో కలిపారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ చెప్తున్న అబద్దాలు.. మీరు జనంలోకి తీసుకెళ్లాలి అని

సూచించారు. నదులు పునరుజ్జీవం కోసం కాదు.. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందుకు ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు.. ఫామ్ హౌస్ లో ఉండి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ఉమాభారతి దగ్గరకి వెళ్లి 3 వేల టీఎంసీల నీళ్ళు ఉన్నాయని కేసీఆర్ అన్నాడో అప్పుడే సమస్య మొదలైంది. చంద్రబాబు మేల్కొని.. తెలంగాణనీ ఇరకటంలోకి నెట్టిండు.. చంద్రబాబు వచ్చినా.. జగన్ వచ్చినా.. గోదావరి నీళ్లు తీసుకుపోతామన్నారు.. రోజా ఇంటికి వెళ్ళి.. గోదావరి నీళ్లు ఇస్తామని కేసీఆర్ అన్నారు.. కేసీఆర్ వైఖరి.. మా ఇంటికి వస్తే ఏం తెస్తావు.. మీ ఇంటికి వస్తే ఏం ఇస్తావు అన్నట్టు ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వ విజయమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్న తెలంగాణ ప్రభుత్వ వాదనలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని.. అందుకే బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు తిరస్కరించిందన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు తిరస్కరించడం తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వాదనలు పూర్తిగా అవాస్తమని అన్నారు.

కాగా, ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్‌కు తేల్చిచెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించిందని అన్నారు.

# కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

### గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్

హైదరాబాద్,జులై1: ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం–బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు

వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

హైదరాబాద్,జులై 1: తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్ – 2047' లక్ష్యం దిశగా సమాయత్తం



### సిఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ
### లక్ష్యసాధనకు ముందుకు సాగాలని సూచన

హైదరాబాద్,జులై 1: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ – 2047' లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ 'మిషన్ కర్మయోగి' అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారిలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యిందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమి, ఫారెస్ట్ అకాడమి, ఎక్సైజ్ అకాడమి తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్దేశనర చేస్తూన్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమి తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. శుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ సువర్ణ, మహిళా సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సెర్ప్ సిఇఒ దివ్య, హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



### పాశమైలారం ఘటనపై
# సీఎం సీరియస్

కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం

పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

నిజామాబాద్,జులై 1 బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జ్ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమీషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని

విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టీ పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జ్‌లు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

హైదరాబాద్,జులై1: ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థివదేహాన్ని ఉంచుతారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు.

దాదాపు అర్ధ శతాబ్దం పాటు ఆయన ఇంద్రజాలికుడిగా, సైకాలజీస్టుగా సమాజానికి సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సైకాలజీ, ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. అలాగే ఇదే యూనివర్సిటీ నుంచి యోగా, హిప్నోటిజనంలో పీహెచ్‌డీ చేశారు. భారత ఆహార సంస్థలో ఆయన ఉద్యోగిగా విధులు నిర్వహించారు. పలు పురస్కారాలను సైతం ఆయన అందుకున్నారు.

## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

### కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,జులై 1:

పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన–అభివృద్ధి– ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. వీటిలో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ), పరిశోదన–అభివృద్ధి–ఆవిష్కరణ , జాతీయ క్రీడావిధానం 2025, తమిళనాడులో కీలక మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టు ఉన్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిశోధానాభివృద్ధి, ఆవిష్కరణ రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రీసెర్చ్ డవలప్‌మెంట్ అండ్ ఇన్నొవేషన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.1 లక్ష కోట్లు కేటాయించింది. ఇజ్రాయెల్, యూఎస్, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన గ్లోబల్ మోడల్స్‌ను అధ్యయనం చేసి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన అంతర్జాతీయ రోడ్‌మ్యాప్ ఆధారంగా ఈ స్కీమ్ ఉంటుంది. ప్రైవేటు రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్టు తెలిపింది. ఈ పథకం కింద ఆర్డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ, వడ్డీరహిత దీర్ఘకాలిక ÷నాన్సింగ్ అందించనున్నారు.మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్–డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం –2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఒఐ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమకుడి–రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది. గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం–2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. దక్షిణ భారతదేశంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంలో భాగంగా తమిళనాడులోని పరమకుడి–రామనాథపురం సెక్షన్ల మధ్య నాలుగు లేన్ల నేషనల్ హైవే విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి

నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది

# అధికారుల నిర్లక్ష్యం రైతన్నలకు తిప్పలు

## రైతుల రిలే నిరాహార దీక్ష

**మహబూబాబాద్ / కేసముద్రం / జులై 1/ అక్షరం న్యూస్ :-**

ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలంటూ మండలంలోని నారాయణపురం గ్రామంలోని రైతులు బొడ్రాయి వద్ద మంగళవారంనాడు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ తరతరాలుగా హక్కులు మావే.. భూమి మాదే పట్టాలిఇవ్వండి. ఏడేండ్లుగా రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి చచ్చిపోతున్నాం. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన రైతులకు తిప్పలుగా మారింది. మా గ్రామంలోని 1827 ఎకరాల భూములను 2017లో గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా అటవీ భూములుగా పేర్కొంటూ పట్టాలు రద్దు చేసింది 1959 సంవత్సరంలోని 2384 జీవో నెంబర్ ప్రకారం నారాయణపురం గ్రామాల్లోని భూములకు 2021, ఫిబ్రవరిలో రెవెన్యూ పట్టా భూములుగా తేల్చింది. గత ప్రభుత్వం జూన్ 2021 లో ఎంజాయ్మెంట్ సర్వే చేసి 1827 ఎకరాల్లో 1633 ఎకరాలను సాగుభూమిగా తేల్చి 633 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, మిగతా భూమికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీచేసి రైతు పేరు తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించాలని కానీ గ్రామంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి సుమారు ఏడునెలలు గడుస్తున్నా అధికారులు కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతున్నారని, రెవిన్యూ అధికారుల మొండివైఖరి జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యంతోనే మా గ్రామానికి పాస్ పుస్తకాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని హెచ్చరించారు. తాసిల్దార్ కార్యాలయం నుండి మొదలుకుంటే సచివాలయం వరకు నిరసనలు చేపట్టాలని అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని మండిపడ్డారు. దేవుడు కరుణించినా. పూజారి కరుణించడు అనే విధంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే సమస్యను పరిష్కరించాలని చెప్పినా కూడా జిల్లా కలెక్టర్ మాత్రం తనదైన వ్యవహార శైలిలో వ్యవహరిస్తూ మా గ్రామ సమస్యను మాత్రం పరిష్కరించడం లేదని, దేశానికి అన్నం పెట్టే రైతన్న అనాధగా మారే పరిస్థితి ఎదుర్కొంటుందని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం విడి మా గ్రామ రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతన్నలకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చేంతవరకు రిలే నిరాహార దీక్షలు



కొనసాగిస్తామని పేర్కొన్నారు. లేనియెడల జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ లక్ష్మి పతి,నర్సింహ రెడ్డి,అమరేందర్ రెడ్డి, చుక్కారెడ్డి, వెంకట్ రెడ్డి, భీమా,సురేందర్, దేవా, వీరన్న, శంకర్, హేమ్లా, రమేష్, సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కేశవ రెడ్డి, రత్నమా చారి,శ్రీను, లాలు,వెంకన్న, దిలీప్ రెడ్డి, పద్మ, అనిత, రాధ,రఘునమ్మ, సరోజన, వసంత, రజిత, సుజాత, స్వప్న, సులోచన, సోమనర్సమ్మ,సాలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి.



**మహబూబాబాద్ / కేసముద్రం /జులై 1 / అక్షరం న్యూస్ :-**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అదనపు కలెక్టర్, రెవెన్యూ, అదనపు జిల్లా మెజిస్ట్రేట్ మహబూబాబాద్ కే వీరబ్రహ్మా చారి కి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో ఎంర్ఓ దామోదర్ ,రవి తదితరులు ఉన్నారు.

## కేసముద్రంలో రోడ్ల విస్తరణలో భాగంగా బంద్ ప్రశాంతం.



**మహబూబాబాద్ / కేసముద్రం / జులై 1/ అక్షరం న్యూస్:-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల 100 ఫీట్ల రోడ్ల విస్తరణ వద్దు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ ముద్దు అని మంగళవారం నాడు బందు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మేము గత వారం రోజుల నుంచి రోడ్డు వెడల్పు విస్తరణలో భాగంగా ఆందోళన చేపడుతున్న కానీ ఈ రోడ్డు విస్తరణ ఆపడం లేదు మమ్మల్ని విస్మయానికి గురి చేస్తున్నారు. మేము ఎంత మొత్తుకున్నప్పటికీ విస్తరణ పనులు ఆపట్లేదు .ఇది ఇలా కొనసాగితే దేనికైనా సిద్ధమని బాధితులు చెప్పుకొస్తున్నారు. మేము అభివృద్ధికి అడ్డు కాదు అని 60 ఫీట్లు రోడ్డు విస్తరణ ఉంటే మా కుటుంబాలు రోడ్డు పాలు కాకుండా నిలబడతాయని అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బందు నేపథ్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వెయ్యి కుటుంబాలకు పైన పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 100 ఫీట్ల రోడ్డు విస్తరణ వద్దు 60 పిట్ల రోడ్ల విస్తరణ చేస్తే అన్ని కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా బాధితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బట్టు శ్రీనివాస్, కంచ వెంకన్న, జావీద్, మాదాస్ రమేష్, పాము వేణు, సామల రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# వైరా రిజర్వాయర్ ఆయకట్టు సాగునీరు విడుదల షెడ్యూల్ ప్రకటించాలి..



**తెలంగాణ రైతు సంఘం**

**కృష్ణ నది, వైరా రిజర్వాయర్ పరివాహక ప్రాంతాల్లో ఆశాజనకం గా వర్షాలు ఉన్న నేపథ్యంలో వరినారు మళ్ళు కి నీరు తక్షణమే విడుదల చేయాలి...**

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ వైరా (అక్షరంన్యూస్)

వైరా:- వైరా రిజర్వాయర్ ఆయకట్టు సాగునీరు విడుదల షెడ్యూల్ ప్రకటించాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ నాగార్జున సాగర్ కృష్ణ నది వైరా రిజర్వాయర్ పరివాహక ప్రాంతాల్లో ఆశాజనకం గా వర్షాలు కురుస్తున్నాయి అని శ్రీశైలం ఐదు రోజుల్లో నిండె అవకాశం ఉందని జలమండలి ప్రకటించిన నేపథ్యంలో మరోవైపు వైరా రిజర్వాయర్ లో 16 అడుగుల నీటిమట్టం ఉందని తక్షణమే వరి నారుమళ్లు కు నీరు విడుదల చేయాలని కోరారు, గత సంవత్సరం వరి నాట్లు ఆలస్యం కావడంతో దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు ఆదాయం కోల్పోయారు అని ఈ సీజన్లో వర్షాలు, వరదలు సాగు నీటి ప్రాజెక్టుల ఏరియాలో అనుకూలంగా ఉండడం వల్ల రైతులకు ఉపయోగకరంగా సాగునీరు అందించేందుకు సత్వరమే నిర్ణయం తీసుకోవాలని అధికారులను కోరారు, వైరా రిజర్వాయర్ పంట కాలువలు మరమ్మతులు అవసరమైన చోట చేపట్టాలని కోరారు, ఇరిగేషన్ డిఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ జులై రెండవ వారం నుంచి సాగునీరు విడుదల చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం

మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, పెద్ద బీరవల్లి సొసైటి ఛైర్మన్ చింతలచెర్వు కోటేశ్వరరావు,వైరా మండల అధ్యక్షులు మేడా శరబంధి, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, కిలారు సురేష్,గాలి అరుణ, చింత నిప్పు చంద్రరావు,పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, హరి వెంకటేశ్వరరావు, పల్లె బోయిన కృష్ణ,బెజవాడ వీరభద్రం, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి పురుషోత్తం, వెంపటి రాజా, కామినేని రవి, వాసిరెడ్డి విద్యాసాగర్, మల్లెంపాటి ప్రసాద్,వడ్లమూడి మధు,బాలెపోగు శ్రీను , చిత్తారు మురళి, పుచ్చకాయల రామయ్య, కొంగర సుధాకర్, మాడపాటి రాజేష్,గోర్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైరా వాసవి క్లబ్ వైభవం వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ తల్లాడ (అక్షరంన్యూస్)**

వైద్యో నారాయణ హరి అనే నానుడికి నిదర్శనంగా కనిపించే దేవుళ్లే మనకి వైద్యులని వైరా ప్రభుత్వ ఆసుపత్రి యందు వైద్యులకు వాసవి క్లబ్ వైభవం వైరా వారి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సభ్యులు మాట్లాడినారు వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రి నందు కేక్ కటింగ్ చేసిన అనంతరం వైద్యులు డాక్టర్ బి వెంకటేశ్వరరావు, డాక్టర్ బాలు, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ విజయ్ కృష్ణ మరియు వైరాలోని ఆర్యవైశ్య వైద్యులను డాక్టర్ నీల సతీష్ డాక్టర్ ఆశాజ్యోతి డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వారిని

ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు పెనుగొండ ఉపేంద్రరావు, గ్రంధి ప్రవీణ్, వాసవియన్స్ అనుమోలు భాస్కరరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి నాగి, తాడికొండ రాము, బండారు కృష్ణారావు, కొణతం రాజారావు, ఆసుపత్రి సిబ్బంది సూపర్వైజర్ అనంత రాములు ఆశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య, అల్లూరి బుర్ర కథ చెప్పిన కళాకారుడు ఉయ్యూరు మోహన్ రావు మృతి ..

## అరుణ పతాకం ఉంచి నివాళులర్పించిన సిపిఎం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా:- అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య, అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర బుర్ర కథలు, పేద రైతు నాటకం ప్రదర్శించిన ఉయ్యూరు మోహన్ రావు వయసు 90 సంవత్సరాల వైరా మండలం సిరిపురం గ్రామం లో తన గృహంలో గత పన్నెండు సంవత్సరాల నుంచి అనారోగ్యం తో ఉంటు సోమవారం

రాత్రి మరణించారు, ఉయ్యూరు మోహన్ రావు మృతదేహం పై అరుణ పతాకం ఉంచి

నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం గ్రామ కార్యదర్శి నల్లమల కోటేశ్వరరావు, మాజీ కార్యదర్శి చింత నిప్పు చంద్రరావు.ఈ సందర్భంగా బొంతు రాంబాబు, బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన జీతం చేస్తు కూడా

రాత్రి సమయంలో అనేక గ్రామాల్లో తన సోదరుడు ఉయ్యూరు బాబురావు, గంగినేని గురుమూర్తి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, గాలి సాంబశివరావు ,ఈదర సత్యం మరికొందరు తో కలిసి ప్రజా చైతన్య కళారూపాలు ప్రదర్శనలు నిర్వహించి కమ్యూనిస్టు ఉద్యమం విస్తరణ కు తోడ్పాటు అందించారు అని అన్నారు , అనేక నిర్బంధాలు మధ్య తన జీవితం ఎర్రజెండా తో కొనసాగించారు అని అన్నారు. నివాళి అర్పించిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్లు మాచ్చా నరసింహారావు, పరుచూరి



రామారావు, సిపిఎం నాయకులు గుంట్టిపల్లి రమేష్, హరి వెంకటేశ్వరరావు, హరి అప్పారావు, ఉయ్యూరు బాబురావు తదితరులు ఉన్నారు

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే రోజున డాక్టర్స్ కు ఘనంగా సన్మానం. ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా తల్లాడ మల్లారం నారాయణపురం గ్రామాల్లో ప్రభుత్వ సబ్ సెంటర్ల నందు విధులు నిర్వహించే డాక్టర్లు కు ఘనంగా సన్మానించారు. వారిలో డాక్టర్ ఐ రత్న మనోహర్ , డాక్టర్ నీలిమ , డాక్టర్ శ్రీకాంత్ , డాక్టర్ మహేష్ కుమార్ , డాక్టర్ గోపి , డాక్టర్ వి విజయ్ చందర్ , డాక్టర్ నిష్మా , డాక్టర్లకు ఘనంగా శాలువా లుకప్పి పూలమాలలతో వేసి సన్మానించి. డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు, ఎలెక్ట్ జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, ఎలెక్ట్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు, వారు ముగ్గురు మాట్లాడుతూ డాక్టర్ వృత్తి అనేది చాలా అమూల్యమైనది అమ్మ జన్మనిస్తే ప్రాణాలు కాపాడేది డాక్టర్ , కనపడని దేవుళ్ల కంటే మనకుకళ్ళకు కనిపించే ప్రాణాలు కాపాడే దేవుడే డాక్టర్స్ అని వీరు వైద్య వృత్తిలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కష్టపడి ఈ వృత్తి లోకి రావడం మనందరం అదృష్టంగా భావిస్తూ

ఇలాంటి సన్మానాలు ఎన్ని చేసినా వారి వృత్తికి వెలకట్టలేము కరోనా టైం లో కూడా ప్రాణాలను పణంగా పెట్టి పేషంట్ల ప్రాణాలు కాపాడిన ప్రాణదాత లని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసి



దగ్గుల రాజశేఖర్ రెడ్డి, ఎలక్ట్ సెక్రెటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్ ఎలెక్ట్ ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు, కటికి వెంకటేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి ,సింగిరికొండ సతీష్, తోట శ్రీనివాసరావు, తోట మురళి, దాసరి శ్రీనివాసరావు, గుడిపల్లి బాలకృష్ణ, మూలగుండ్ల నాగేశ్వరరావు, హాస్పటల్ సిబ్బంది.

తదితరులు పాల్గొన్నారు.





# నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై వెహికల్ నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం..

### వైరా ఎస్సై పుష్పాల రామారావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ వైరా (అక్షరంన్యూస్)**
రోడ్లపై నడిపే ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరి ఉండాలని లేని పక్షంతో చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. టూ వీలర్ ఫోర్ వీలర్ వెహికల్ నెంబర్ ప్లేట్ లేకుండా సరైన ధ్రువపత్రాలు లేకుండానే వాహనాన్ని కొందరు నడుపుతున్నారని. కొంతమంది మత్తులో నెంబర్ ప్లేట్లు తీసేసి అనేక రకాల అగత్యాలకు దొంగ తనాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపడుతున్నం . ప్రతి వాహనానికి కచ్చితంగా నెంబర్ ప్లేటు ఆర్ సి. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి తమ వెంట ఉంచుకోవాలని దానితోపాటు హెల్మెట్ పెట్టుకోవాలి . ప్రతి వాహనానికి సరైన ధ్రువపత్రాలతో తప్పకుండా నెంబర్ ప్లేట్లు ఉంచుకోవాలని లేని పక్షంతో కేసులు కట్టి జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకుంటం.
చాలామంది నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడుపుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని ఎక్కువ గుర్తించి కేసులు కట్టడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ వాహనం నడిపే ముందు జాగ్రత్తలు తీసుకొని రోడ్లపైన ప్రయాణాలు చేయాలని ప్రతి ఒక్క వాహనదారునికి వైరా ఎస్సై పి. రామారావు విజ్ఞప్తి అన్నారు.

# చదువు ద్వారానే సమాజంలో గౌరవం..

### పేద విద్యార్థులకు 2 లక్షల విలువగల బ్యాగులు, పుస్తకాలు వితరణ... మానవత్వం చాటుకున్న బొడ్డు సత్యనారాయణ

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 1 (అక్షరంన్యూస్ )

చదువు ద్వారానే సమాజంలో గౌరవం వస్తుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బొడ్డు సత్యనారాయణ అన్నారు. ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం దానవాయిగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడిలకు చెందిన 180 మంది విద్యార్థులకు మంగళవారం రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, టై, బెల్టులు, పలకలను అదే గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ పేద విద్యార్థులకు వితరణగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ... జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ఉచితంగా 2 లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను అందజేసిన బొడ్డు సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,



విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు 'అమ్మ ఆదర్శ పాఠశాల' చైర్మన్, డివిజన్ కార్పొరేటర్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు..






ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ వైరా ( అక్షరంన్యూస్)
వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్‌జాలా పుల్లారావు అధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్ డే సందర్భం గా పాస్ట్ డిస్టిక్ గవర్నర్, వైరా మురళీకృష్ణ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ డాక్టర్ కాపా చంద్రకళ వారికి లయన్స్ కంటి హాస్పిటల్ డాక్టర్ రవిచంద్ర డెంటల్ డాక్టర్ లగడపాటి శ్రీచరిత వారికి ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా పలువురు మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే పునర్జన్మను అందించేది డాక్టర్...హృదయాన్ని కత్తికి పెట్టి, నయం చేయడానికి కత్తిరించిన సర్జన్‌కు డాక్టర్ మీరు...మీరు సమాజానికి ఇచ్చిన ఆనందం మరియు ప్రేమతో మీరు ఆశీర్వదించబడతారు. మన కోసం నేరుగా డాక్టర్ రూపంలో దేవుని నుండి పంపిన వరం మీరు... మీ సేవలకు మా వందనం. దేవుడు ప్రతిచోటా ఉండలేడు కాబట్టి ఆయన మిమ్మలను శ్రేష్ఠతతో, నిస్వార్థంగా పంపాడు ఈ కార్యక్రమములో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకరరావు ,విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, డిసి ఉంద్రు వరలక్ష్మి, డిసి తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, లాలు పాల్గొన్నారు.

# చేపల బోన్‌లెస్ కటింగ్ ద్వారా ఆదాయం పెంచుకునే మార్గాలను వివరించిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం జులై 01 (అక్షరం న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఫిష్ వ్యాపారులు, మత్స్యకారులతో కలిసి "చేపలను బోన్‌లెస్‌గా (ముళ్ళు లేకుండా) తయారు చేసే విధానం" పై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. ఈ విధంగా చేపలను బోన్‌లెస్‌గా తయారు చేయడం ద్వారా వాటి మార్కెట్ విలువ పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ విధానం నేర్చుకోవడం ద్వారా మత్స్యకారులు, ఆదివాసీ సముదాయాలు, చేపలపై ఆధారపడి జీవించే కుటుంబాలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల మహిళలు
తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. బోన్‌లెస్ చేప ముక్కలను పిల్లలు, పెద్దలు సులభంగా తినగలిగే విధంగా ఉండటంతో మంచి పోషకాహారం అందించే అవకాశం ఉందని వివరించారు.బోన్‌లెస్ చేప ముక్కల ద్వారా చికెన్ టిక్కా లాంటి రక రకాల వంటకాలు, ఐటమ్స్ తయారు చేసి, చేపలకు కొత్త విలువ చేర్చవచ్చని తెలిపారు. తద్వారా చేపలను తినే ప్రజలకు కొత్త రుచులు అందించడం, ఆదాయాన్ని పెంచుకోవడం సాధ్యమవుతుందన్నారు. అలాగే, చేపల తలలు మరియు మిగిలిన భాగాలతో పోషక విలువ గల రుచికరమైన సూప్ తయారు చేసి జిల్లావాసులకు అందించడం ద్వారా ఆరోగ్యం, ఆదాయం రెండూ సంపాదించుకోవచ్చునని, అలాగే మిగిలిన వ్యర్థాలను ఎరువుగా వాడటం ద్వారా పర్యావరణం పరిరక్షణతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ ప్రయత్నం ద్వారా మత్స్యకారులు, ఫిష్ వ్యాపారులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల మహిళలు తమ సామర్థ్యాన్ని పెంచుకొని, ఆరోగ్యకరమైన ఆహారం అందించడంతో పాటు ఆదాయ మార్గాలను కూడా



విస్తరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ విధానాన్ని ప్రోత్సహించి మరిన్ని కుటుంబాలు లబ్ధిపొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

### ఈనెల 7న అశ్వరావుపేట ఎంపీడీఓ కార్యాలయంలో గిరిజన దర్బార్

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం జూలై 01 (అక్షరం న్యూస్)**
మారుమూల ప్రాంతంలోని ఆదివాసి గిరిజన కుటుంబాల సౌకర్యార్థం అశ్వరావుపేట మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గిరిజన ప్రజావాణి (దర్బార్) వచ్చే సోమవారం జులై 07 తేదీన నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు, యూనిట్ అధికారులు పూర్తి నివేదికలతో సోమవారం ఉదయం 10 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయానికి తప్పకుండా హాజరు కావాలని ఆయన అన్నారు. అలాగే అనుబంధ మండలాలైన దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాలలోని మారుమూల ప్రాంతం లోని గ్రామాల ఆదివాసి గిరిజన కుటుంబాలు ఈ సదావకాశాన్ని వినియోగించుకొవడానికి తప్పకుండా గిరిజన ప్రజావాణిలో తమ సమస్యలు విన్నవించుకోవాలని ఆయన అన్నారు. అశ్వ రావుపేట అనుబంధ మండలాల తాసి ల్దారులు, ఎంపీడీవోలు ఇతర శాఖల అధి కారులు తమ మండలం పరిధిలోని ఆదివాసి గిరిజనులను గిరి ప్రజావాణికి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఐటీడీఏ భద్రాచలంలో జరుగు గిరిజన ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని ఆయన అన్నారు.

### పొంగులేటి క్యాంపు కార్యాలయంలో టిజి ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు పుట్టినరోజు వేడుకలు...



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జులై 1( అక్షరంన్యూస్)**
ఖమ్మం: తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డితెలంగాణ ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు జన్మదిన వేడుకలు ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేసి,ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నా పుట్టినరోజు సందర్భంగా ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేసిన నా సోదరులు , సోదరీమనులు , బంధువులు, మిత్రులు ప్రతిఒకరికి వారందరికీ..అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన నా వారందరికీ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు. నా ప్రతి అడుగులో నాకు తోడుగా ఉండి, నన్ను నడిపిస్తూ వెలకట్టలేని అభిమానాన్ని చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది అని ఆమె అన్నారు.

### బాలాజీ పాలీ క్లినిక్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 01:**
మండలకేంద్రంలోని బాలాజీ పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆసుపత్రిలో డాక్టర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు చెరుకు ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ వైద్యరంగం ఈవిశ్వంలో మహెూన్నతమైన వృత్తి అని, వైద్యో నారాయణో హరి అనే నానుడి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. వైద్యుడు కేవలం మందులు ఇవ్వడం మాత్రమే కాకుండా... రోగితో సత్సంబంధాలు నెరిపి కొండంత ధైర్యం అందిస్తాడని గుర్తు చేశారు. అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి... స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ప్రయత్నిస్తాడన్నారు. క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపై చిన్నపాటి యుద్ధమే చేస్తారని అన్నారు. వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈకార్యక్రమం డాక్టర్ రేవతి, డాక్టర్ నవీన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్- 11 పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

### బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జులై 01 (అక్షరం న్యూస్)**




బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఈ రోజు ఆపరేషన్ ముస్కాన్-11 అధికారులు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్-11లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు. గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్ లో 40 మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు. ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్-11 నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-11 బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో స్థానిక పిఆర్ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు. గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు. బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కిరాణషాపులలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనీనా, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిపీఓ హరి కుమారి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్ మరియు ఎస్ఐ లు రమాదేవి, విజయ కుమారి, ఏసోబు, సూర్యం ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

### : పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

### ..ఆపరేషన్ ముస్కాన్- నిర్వహణపై సమీక్ష సమావేశం.

**పెద్దపల్లి టౌన్ జూలై 1 అక్షరం న్యూస్**

జూలై 1 నుండి 31-07-2025 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్- నిర్వహణ గురించి పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ పెద్దపల్లి జిల్లా ఆపరేషన్ ముస్కాన్- టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు తో డిసిపి గారి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్ పై నిఘా ఉంచాలి. గతంలో రెస్క్యూ చేసిన పిల్లల యొక్క పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలి. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని మరల స్కూల్ లలో చేర్పించాలి అదేవిధంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లల ను గుర్తించి వారిని సంబందిత హాస్పిటల్లో చేర్పించి పరిక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలి. ప్రతి షాప్స్ వద్ద బోర్డ్స్ ఏర్పాటు చేపించాలి. బాల్య వివాహాల చేయడం నేరం. బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి. 18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలొ పని చేసిన, పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం చేయాలని అన్నారు వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ అప్లికేషన్ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకొంటామని, ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్-%శ×% నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పిపోయిన, వదిలివేయబడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, 112, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని డిసీపీ గారు తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్ఐ దివ్య, శైలజ, వేణు గోపాల్, చైర్ పర్సన్ శ్రీధర్, జి. చంద్రయ్య, %వీజూ% రామగుండం, శ్యామ్ సుందర్మెంబెర్, డాక్టర్ రాజమౌళి ప్రోగ్రాం ఆఫీసర్, రవీందర్ మంథని, వేణు, జితేందర్, మెంబర్ సుమలత, ఉమాదేవి కోఆర్డినేటర్, శ్యామల, శారదా ఆఫీస్, హేమలత, పెద్దపల్లి, శ్రీనాథ్, ఆఫీస్ పెద్దపల్లి, ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## రామగుండం జిఎం అలోక్ త్రిపాఠి కి సీజీఎం గా పదోన్నతి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి రామగుండం జనరల్ మేనేజర్ ( ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) అలోక్ త్రిపాఠి కి చీఫ్ జనరల్ మేనేజర్ గా పదోన్నతి లభించింది. ఈ మేరకు కార్పొరేట్ కార్యాలయం నుంచి సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయనకు రామగుండంలోనే పోస్టింగ్ ఇచ్చారు. దాంతో రామగుండంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తో పాటు సీజీఎం పోస్టులు కూడా మంజూరైనట్టు తెలుస్తోంది. కాగా సోమవారం రామగుండం ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ సీజీఎం త్రిపాఠిని కలిసి సత్కరించారు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంధినేని గోపాలరావు రమేష్ కే వెంకట్ రెడ్డి పొద్దున రాజేశం తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేసిన ఆశాలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ కు ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సమ్మె నోటీసును ఆశా వర్కర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సిఐటియు యూనియన్ నాయకురాలు తాళ్లరాణీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని జులై 9న రైతులు వ్యవసాయ కార్మికులు సంఘటిత అసంఘటితంగా రంగాల కార్మికులు జరప తలపెట్టిన సమ్మెకు తల్లాడ మండల ప్రజలందరూ మద్దతు తెలిపి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని అన్నారు సమ్మె నోటీసు అందజేసిన వారిలో ఎం అన్నమ్మ పి వేణి జే శాంతమ్మ పి సరిత శాంత విజయ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులతో డిఎం అండ్ హెచ్ ఓ సమీక్ష సమావేశం



**పెద్దపల్లి టౌన్ జూలై 1 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న వైద్య అధికారులకు సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం ను నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి అన్నారు.అన్ని ఆరోగ్య కేంద్రాలలో, ఆరోగ్య కార్య కర్త వద్ద, ఆశ వద్ద, అంగన్వాడీ కేంద్రాల వద్ద, గ్రామ పంచాయితీలలో, ఇతర కార్యాలయాలలో ఓ ఆర్ ఎస్ డిపోలను పెట్టాలి అని అన్నారు. ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్, జింక్ కార్నర్స్ ను ఏర్పాటు చేయాలి అని అన్నారు. పాఠశాలల యందు ఓ ఆర్ ఎస్ ద్రావణం తయారు చేసే విధానం నేర్పించాలి అని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు మిల్డ్, మోడరేట్, సేవియర్ డీహైడ్రేషన్ ( నిర్జలీకరణ) గుర్తించుట నేర్పించాలి అని అన్నారు. 6 నెలల లోపు పిల్లలు అయినచో 6 సార్ల కంటే ఎక్కువ, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు 3 సార్ల కంటే ఎక్కువ నీళ్ల విరేచనాలు అయినచో డయేరియా అని అంగన్వాడీ టీచర్ లకు అవగాహన కల్పించాలని అన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

**18 గంటలు ప్రజల కోసమే పని చేస్తున్నా..ఎమ్మెల్యే విజయరమణారావు**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జూలై 1, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి గ్రామంలో, శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిర ఇండ్లకు ఎమ్మెల్యే విజయ రమణారావు ముగ్గులు పోశారు. 33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అలాగే, నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్య పల్లి, శివారు గ్రామం గాంధీనగర్, బొంతకుంటపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ ను శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బషీర్, ఎంపీడీఓ దివ్య దర్శన్, ప్రభుత్వ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,దానాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, జూపల్లి తిరుమల్ రావు,పన్నాల రాములు,వేగోళం అబ్బాయి గౌడ్, సందీప్ రావు బ్లమూరి వెంకటరమణ రావు, భూచ్చి రెడ్డి, కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యులకు ఘన సన్మానం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జూలై 1, అక్షరం న్యూస్.**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు క్లబ్ ప్రతినిధులు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ , భారతరత్న, ప్రఖ్యాత డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జూలై 1వ తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు జన్మనిస్తే అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు వైద్యులు చికిత్స చేసి పునర్జన్మని ఇస్తారని, రోగాలను నియంత్రించడమే కాకుండా సకాలంలో వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స చేస్తారని, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించి, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పిస్తారని, రోగులకు శారీరకంగా, మానసికంగా స్వాంతన కలిగించి చక్కని ఆరోగ్యకరమైన సమాజాన్ని దేశానికి అందించడంలో వైద్యుల అసమాన, అద్వితీయమైన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ.. మా సేవల్ని గుర్తించి సన్మానించినందుకు లయన్స్ క్లబ్బును అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మరో కార్యక్రమం లో పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో "జాతీయ చార్టెడ్ అకౌంటెంట్ డే" ను పురస్కరించుకొని ఇద్దరు చార్టెడ్ అకౌంటెంట్లు కోమాకుల ఆదిత్య, కొక్కుల శ్రీనివాస్ లను అలాగే "జాతీయ తపాలా కార్మికుల దినోత్సవం" సందర్భంగా తపాలా కార్మికుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్ లకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం లయన్స్ 320జి జిల్లా దశాబ్ది ఉత్సవ వేడుకలను కేకు కట్ చేసి క్లబ్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు, జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు గజభీంకర్ జగన్, దీకొండ భూమేష్, పూసాల సాంబమూర్తి, తమ్మన వేణి సతీష్, రాయల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తి

### వైద్య సంఘం గౌరవ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్.

**హుస్నాబాద్/సిద్దిపేట జులై 01(అక్షరం న్యూస్)**

వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తి అని వైద్య సంఘం గౌరవ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్ అన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు బజార్ కాంప్లెక్స్ లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్,మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్,నాయకులు కోమటి సత్యనారాయణ,ఎండి హాసన్, వల్లపు రాజు,వాల నవీన్,తదితరులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యుల సంఘం అధ్యక్షుడు డా.సప్త ఋషి మాట్లాడుతూ ఈ శిబిరంలో స్త్రీ,పిల్లలు,ఎముకల, పిల్లల,జనరల్,దంత వైద్య నిపుణులు,మరి కొందరు వైద్యులు వైద్య సేవలు ఈ శిబిరం ద్వారా సుమారు 238 మందికి వైద్య సదుపాయాలు అందించారు. వారందరికీ ఉచిత వైద్యంతో పాటు మందులు కూడా అందించారు. అనంతరం వైద్య సంఘం గౌరవ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్ మాట్లాడుతూ శిబిరంలో పాల్గొన్న వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.దాదాపుగా ఈ శిబిరంలో పాల్గొన్న వైద్యులంతా స్థానికులే ఇక్కడే పుట్టి ఇక్కడే సేవలందిస్తున్న మనందరం ప్రాంతానికి రుణపడి ఉండాలని ఎప్పుడూ అవకాశం వచ్చినా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ప్రయత్నం చేయాలని,వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే మహాశక్తిగా ప్రజలకు సేవ చేయాలి,అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారానే విషయం మరవకూడదు అని వైద్య వృత్తి మహావరం అని అలాగే స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పోన్నం ప్రభాకర్ ప్రాంతానికి తన శక్తి మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా సేవ చేస్తున్నారని ఇటీవలే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 250 పడకల ఏరియా హాస్పిటల్ గా ప్రారంభోత్సవం చేసిన విషయం మనందరికీ తెలిసిందే అందులో భాగంగా ఇక్కడే వైద్య వృత్తిలో పీజీ కోర్సు ఏర్పాటు కూడా కృషి చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా హామీ ఇవ్వడం జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ,మాత శిశు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కి హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ అసోసియేషన్ సభ్యులు తిరుపతి,ధర్మ,శ్రీనివాస్ శ్రీకాంత్,సందీప్,రాజన్,దాస్,సంపత్,సురేష్,అన్వేష్,రమాదేవి,విజయలక్ష్మి,సమత,హరిప్రియ తదితరాలు పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి... ప్రాణదాతలుగా మారండి

**... ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కంకటి శ్రీనివాస్**

**... నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా రక్తదానం**

**పెద్దపల్లి టౌన్ జులై 1 అక్షరం న్యూస్**



రక్తదానం చేయడం వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు పోయే ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని అందుకే ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కంకటి శ్రీనివాస్ కోరారు. నేషనల్ డాక్టర్స్ డేను పురస్కరించుకొని పెద్దపల్లి గవర్నమెంట్ హాస్పిటల్‌లో లయన్స్ క్లబ్ ఎలైట్ మాజీ ప్రెసిడెంట్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కంకటి శ్రీనివాస్ గారు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదు. రక్తదానం చేయడం వల్ల రక్తం తాజాగా పునఃసృష్టి అవుతుంది. హార్ట్ ఎటాక్‌లను నివారించవచ్చు. ప్రతి వ్యక్తి మూడు నెలలకొకసారి రక్తదానం చేస్తే తన ఆరోగ్యం మెరుగుపడుతుంది" అన్నారు. కంకటి శ్రీనివాస్‌తో పాటు సాయిలు, వేణు, మహేష్, ఆంజనేయులు తదితరులు కూడా ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, పాంపాటి శ్రీకాంత్, శ్రీనివాస్ మరియు బోడగుంట రామకృష్ణ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సాదుల వెంకటేశ్వర్లు ఇతర సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆధారాలు లేకుండా క్రమశిక్షణ చర్యల పేరిట చేసిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి.

**పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్.**




**పెద్దపల్లి టౌన్ జులై 1 అక్షరం న్యూస్**

ఎలాంటి ఆధారాలు లేని తప్పుడు ఆరోపణలు, క్రమశిక్షణ పేరుతో చేసిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్ డిమాండ్ చేశారు. తనపై చేసిన తప్పుడు ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి కి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖకు సవాలు విసిరారు. పెద్దపల్లి ప్రెస్ భవన్ లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన అనుచరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చేసిన అక్రమాలపై, సంఘానికి అతను చేస్తున్న అన్యాయంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 6 డిఏలు పెండింగ్, పిఆర్సి ఆలస్యం, సర్వీస్ రూల్స్ మూలన పడ్డ సమయంలో సమస్య పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయకుండా ఇలా చురుకుగా పనిచేసే కార్యకర్తలను సస్పెండ్ చేయటం దౌర్భాగ్యమన్నారు. శ్రీపాల్ రెడ్డి అవినీతి బాగోతాన్ని అన్ని ఆధారాలతో రాబోయే రోజుల్లో బయట పెడతామని ప్రకటించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులు పన్నినా కార్యకర్తల నుండి, ఉపాధ్యాయ సమాజం నుండి తనను వేరుచేయలేరని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతో తనను సస్పెండ్ చేసారని అన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు ప్రతిష్టగా తీసుకున్న నరేందర్ రెడ్డి ఎన్నికల్లో వారికి వ్యతిరేకంగా శ్రీపాల్ రెడ్డి పనిచేసిన తీరుపై కమిటీ వేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అసలు అతను పి ఆర్ టి యు టి ఎస్ ఎం ఎల్ సి కాదని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజమౌళి, రామన్న, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, కుమార్ రఘుబాబు, సతీష్, అరుణ్ కుమార్, రవి, నాగరాజు, సంపత్, స్వామి, రాజిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ రామగుండంలో ఏఐ టెక్నాలజీ పై మొట్టమొదటి కమ్యూనికేషన్ వర్క్ షాప్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండం విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఈడీసీ మిలీనియం హాల్‌లో కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతపై మొట్టమొదటి కమ్యూనికేషన్ వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం %డ% తెలంగాణ) చంద్రన్ కుమార్ సమంత అధ్యక్షత వహించారు. ఈ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రసిద్ధ ప్రసంగకర్త, సామాజిక మాధ్యమ నిపుణుడు, రచయిత, డిజిటల్ మార్కెటింగ్ అధ్యాపకుడు మరియు సేంద్రియ రైతు కిరుబా శంకర్ హాజరయ్యారు. 24 సంవత్సరాల అనుభవం కలిగిన ఆయన, 21 దేశాల్లో 700కి పైగా ఉపన్యాసాలు ఇచ్చిన ఘనత కలిగి ఉండి, ఏఐ సాంకేతికత ద్వారా కమ్యూనికేషన్‌లో వస్తున్న విప్లవాత్మక మార్పులను ఆవిష్కరించారు. వర్క్ షాప్ జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైంది. ఆ తర్వాత శ్రీ సీకే సమంత మాట్లాడుతూ, ముఖ్యంగా ఎజిఎంలు, జీఎంల వంటి వృద్ధిపొందిన అధికారుల కోసం కొత్త సాంకేతికతను అనుసరించడం ఎంత అవసరమో వివరించారు. డిజిటల్ ప్రపంచానికి అనుగుణంగా మారాలన్న పిలుపునిచ్చారు. ఈ వర్క్ షాప్ లో ఏఐ పరిచయం, దాని అనువర్తనాలు, కార్యాలయ వాడకానికి అనువైన ఉపకరణాలపై ప్రాథమిక అవగాహనతో పాటు ప్రత్యక్ష పరిచయం కల్పించారు. ఈ సాంకేతికతలు రోజువారి పనులను మరింత సులభతరం చేయడమే కాకుండా, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఎంతగానో సహాయపడతాయని వివరించారు. ముగింపు సందర్భంగా పీఆర్ విభాగంలో అంతర్గత ప్రచార కార్యక్రమాలకు, ఈ-వాణి మాస పత్రికకు కృషిచేసిన ఉద్యోగులను ప్రశంసిస్తూ, హెచ్‌ఆర్ విభాగాధిపతి బిజోయ్ కుమార్ సిక్దార్ మరియు ఆపరేషన్స్ విభాగం ఎజిఎం మనోజ్ ఝా మెమెంటోలు అందజేశారు.



# టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-01: అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ రీజనల్ సెంటర్ ను నిరుద్యోగ యువతీ యువకులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందించడంలో టాస్క్ (Telanga na Academy for Skill and Knowledge) ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని, యువత భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకోవాలని, టాస్క్ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ప్లేస్‌మెంట్ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ఈ రోజు టాలీ విత్ జీఎస్టీ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు టాస్క్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిందని , కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన యువతకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. టాస్క్ ద్వారా అందించే కోర్సులు విద్యార్థులకి ఉద్యోగ అవకాశాలు పొందడంలో మేలైన మద్దతుగా నిలుస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు టాస్క్ అందించే శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని, మీ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పోందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వర్షాకాలం త్రాగునీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలి**

**పాత త్రాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ అవకాశాల పై నివేదిక**

**మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-01 అక్షరం న్యూస్**

జిల్లాలో చేపట్టిన పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. అంతర్గం, పాలకుర్తి, మంథని, కమాన్ పూర్, ముత్తారం, రామగిరి మండలాల్లోని గ్రామాల్లో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనులకు సంబంధించి చేపట్టిన పనుల పురోగతి వివరాలను కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనుల పూర్తి కు దృష్టి సారించాలని అన్నారు. ఫిబ్రవరి నెలలో మంజూరు చేసిన ఇంట్రా పనులు ఇంకా పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులలో ఇండ్లకు పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు చేరేలా చూడాలని అన్నారు. కాంట్రాక్టర్ లో వెంటపడి పనులు త్వరగా అయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు పనుల పురోగతి పై ఇంజనీరింగ్ అధికారులు రివ్యూ చేపట్టాలని అన్నారు. మంథని ప్రాంతంలో త్రాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులు గురించి గ్రామాల వారీగా నివేదిక తయారుచేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా కాకుండా పాత గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల ద్వారా ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల జాబితా తయారు చేసి వాటి పునరుద్ధరణ అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. వర్షాకాలం నాలుగు నెలల పాటు నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అన్నారు. గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ ఓవర్ హెడ్ నీటి ట్యాంకులను ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. డ్రైనేజీ సమీపంలో ఉన్న త్రాగునీటి లైన్ల భారీ వర్షాల సమయంలో మిక్స్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ లకు సమృద్ధిగా త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి సంక్షేమ హాస్టల్ వద్ద త్రాగునీటి సరఫరా పరిస్థితులను మిషన్ భగీరథ అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు నీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదు అని మున్సిపల్ అధికారుల ప్రచారం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించడానికి స్టీల్ వస్తువులను అందుబాటులో ఉంచే బర్తన్ బ్యాంకులను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయడానికి స్వశక్తి మహిళలు ముదుకు రావాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం కృష్ణా నగర్ లోని బర్తన్ బ్యాంకు ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో పర్యావరణానికి , ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతున్నందున విందు వినోదాలలో ఉపయోగించుకోవడానికి ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా స్టీల్ వస్తువులను వాడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసే బర్తన్ బ్యాంకులతో స్వశక్తి మహిళలకు ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు. ఆ తరువాత గోదావరి ఖని బస్ స్టాండ్ వద్ద జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. రద్దీ గా ఉండే ప్రాంతాల్లో ఇరుకైన రోడ్లు ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు , సర్వీస్ రోడ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గోదావరిఖని ప్రయాణ ప్రాంగణం లోని మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లలో ఇంకా కల్పించవల్సిన సౌకర్యాల గురించి ప్రయాణికులతో ఆరా తీశారు. ఆ తరువాత గాంధీనగర్ వంక బెండు వద్ద కూరగాయలు విక్రయిస్తున్న చిరు వ్యాపారులకు వీధి వ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పి ఎం స్వనిధి తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు. ఆ తరువాత ఓల్డ్ అశోక ప్రాంతంలో గోడలపై చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు ఊర్మిళ , ప్రియ దర్శిని , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , వార్డు అధికారులు ,ఆర్ పి లు స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.



. ఆస్తి పన్నుకు సంబంధించి సమస్యల పరిష్కారం కొరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఈ నెల రెండవ తేదీ ఉదయం 10 గంటల నుండి "రెవెన్యూ మేళా" నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు . ఆస్తి పన్ను హెచ్చు తగ్గులు తదితర సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.. ఆస్తి పన్ను తరహాలో నల్లా రుసుంలు కూడా ఆన్ లైన్ లో చెల్లించే సౌలభ్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ తెలిపారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం వార్డు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్ లైన్ ప్రక్రియ పూర్తయిన తరువాత ఆస్తి పన్నుతో పాటు నల్లా రుసుము కూడా ఇంటర్ నెట్ ఆధారిత చేతి యంత్రాలతోనే ఏక కాలంలో వసూలు చేయాల్సి ఉంటుందని అన్నారు.. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాల జాబితా సిద్ధం చేసి సమర్పించాలని అన్నారు. వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండి ప్రజల నుండి ఫిర్యాదు రాకముందే పారిశుద్ధ్య సమస్యలు గుర్తించి పరిష్కరించాలని వార్డు అధికారులకు సూచించారు. వార్డుల విభజన ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో కొత్త డివిజన్ల వారీగా వార్డు అధికారులకు భాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జమీల్ అహ్మద్ సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**లిలిప్రతి నెలా మంథని ఎం.సి.హెచ్ లో కనీసం 25 ప్రసవాలు జరగాలి**

**లిలిమంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-01: అక్షరం న్యూస్**



ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలని , మంథని ప్రాంతంలో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత ఇంప్రూవ్ కావాల్సి ఉందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సంబంధిత వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పని తీరు చాలా ఇంప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో మొత్తం 14 వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజల నుంచి వైద్యులు అందుబాటులో ఉండటం లేదు అనే ఫిర్యాదులు వస్తున్నాయని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం, సిసి కేమెరాల ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని ఆసుపత్రి నుంచి అధికంగా రిఫరల్ కేసులు రాకుండా చూడాలని, అత్యవసర క్రిటికల్ కేసులను మాత్రమే పెద్దపల్లి, గోదావరిఖని కు రిఫర్ చేయాలని అన్నారు. మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో నెలకు 25 ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీల ను ట్రాక్ చేస్తూ ప్రసవం కోసం మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రసవాల తర్వాత అవసరమైన పోస్ట్ ఆపరేటివ్ కేర్ సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం అవసరమైన వార్మర్, ఇతర పరికరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. సి.హెచ్.సి మంథని లో ఔట్ పేషెంట్ సేవలు పెరగాలని, వైద్యులు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ రోగులను సరిగ్గా రిసీవ్ చేసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తే ప్రజల్లో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవుల మంజూరు ప్రణాళిక ప్రకారం జారీ చేయాలని, జూలై నెలలో స్పష్టమైన మార్పు చూపించాలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డి.సి.హెచ్.ఓ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానం తాగి పట్టుబడితే జైలుశిక్ష, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్



**పెద్దపల్లి టౌన్ జులై 01 అక్షరం న్యూస్**

వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే జరిమానాలు తప్పవని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ తెలియజేశారు సోమవారం జిల్లా కేంద్రంలో సీఐ అనిల్ తో కలిసి రోడ్లపై వాహనాలు నిలపొద్దని వాహనదారులకు సూచించారు అనంతరం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్లపై వాహనాలు నిలపొద్దని చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగించొద్దని కోరారు పండ్లు వస్త్ర చిరు వ్యాపారాలు రోడ్డుపై వరకు రావడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు ఇకపై తరచూ తనిఖీలు నిర్వహిస్తామని ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తే జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ప్రతినిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు తనిఖీల్లో పట్టుబడిన వారికి జరిమానాలతో పాటు జైలుశిక్ష పడుతుందన్నారు రాజీవ్ రహదారిపై వాహనాలు నిలిపిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు

# ప్రజా పరిషత్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు

## .... జడ్పీ సీఈఓ కే.నరేందర్



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై -01: అక్షరం న్యూస్**

జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు ( బయోమెట్రిక్ అటెండెన్స్ ) విధానం అమలు చేస్తున్నట్లు జడ్పీ సీఈఓ కే. నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సమయపాలన, విధుల్లో పారదర్శకతకు ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని అమలు చేయాలని పంచాయతీ రాజ్ %c% గ్రామీణ ఉపాధి కల్పన సంచాలకులు జి. సృజన జారీ చేసిన ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసి ఆయా మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములకు పంపించామని అన్నారు. విధులకు హాజరు, ఇంటికి వెళ్ళే సమయంల్లో ఉద్యోగులు సిబ్బంది అంతా బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంటుందని, దీంతో ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసే అవకాశము ఉంటుందని ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఉచిత ఆర్థో పెడిక్ వైద్య శిబిరం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కు జోయి హాస్పిటల్ సోమాజిగూడ హైదరాబాద్ బ్రాంచ్ వారు ఉచిత ఆర్థో పెడిక్ క్యాంప్ నేటి నుండి ఈ నెల 4 వరకు నిర్వహిస్తున్నారని అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. బుధ, గురు,శుక్ర వారం కు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు డాక్టర్ నరేష్ ఎం.ఎస్ (ఆర్థో) 25 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం డాక్టర్ వి కిరణ్ ఎం.ఎస్ (ఆర్థో) 10 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం,డాక్టర్ కె.అన్వేష్ రెడ్డి ఎం.ఎస్ ఆర్థో 15 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం కలిగిన వైద్యులు ఉచితసంప్రదింపులు, ఏదైనా అవసరమైతే శస్త్ర చికిత్సలు సింగరేణి కంపెనీ ఆమోదం తీసుకొని నగదు రహితంగా చేస్తామని హాస్పిటల్ సంబంధిత అధికారి శ్రీ కాశీ విశ్వనాథ్ రావు మొబైల్ నంబర్: 73820 91291 తెలిపారు.ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్నవారు హాస్పిటల్ కు వెళ్లేముందు రిటైర్డ్ ఉద్యోగుల సీపీఆర్ ఎంఎస్(మెడికల్ )కార్డ్ ,ఆధార్ కార్డ్ తీసుకొని వెళ్లి ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.

# రామగుండం ఎరువులు రసాయనాలు సంస్థలో నూతనంగా కర్మాగార అధిపతిగా రాజీవ్ ఖుల్బే బాధ్యతల స్వీకరణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం ఎరువులు మరియు రసాయనాలు సంస్థ (ఆర్ఎఫ్‌సీఎల్) కొత్తగా కర్మాగార అధిపతిగా రాజీవ్ ఖుల్బే మంగళవారం, జూలై 1, 2025న అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న జనరల్ మేనేజర్ పదవీ విరమణ పొందడంతో నూతన జనరల్ మేనేజర్ గా ఖుల్బేను నియమించారు. ఈ మేరకు కార్పొరేట్ హెడ్ ఆఫీస్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఖుల్బే రామగుండంలో గతంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ గా పని చేశారు.రాజీవ్ ఖుల్బే ఉత్తరప్రదేశ్‌లోని హార్కోర్ట్ బట్లర్ సాంకేతిక సంస్థ నుండి రసాయన శాస్త్ర ఇంజినీరింగ్‌లో బొద్ద విద్య పట్టా పొందారు. అనంతరం ఢిల్లీలోని ఇందిరా గాంధీ జాతీయ ఓపెన్ విశ్వవిద్యాలయం నుండి మానవ వనరుల నిర్వహణలో పట్టభద్రులయ్యారు. ముప్పై సంవత్సరాలకుపైగా ఎరువుల రంగంలో ఆయనకు విశాలమైన అనుభవం ఉంది. 1988లో జాతీయ ఎరువుల సంస్థలో నిర్వహణ శిక్షణార్థిగా సేవారంభం చేసిన ఆయన, ఆ తర్వాత ఉత్పత్తి, సాంకేతిక విభాగాలు, మానవ వనరుల శాఖలలో అనేక నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు.సంస్థ నిర్వహణలో ఆయనకు ఉన్న విశిష్ట అనుభవం, కర్మాగారాల నిపుణంగా ఏర్పడిన ప్రతిభ, ప్రజాప్రధాన అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన చొరవ %-% ఇవన్నీ ఆర్‌బీఎఫ్ కాలంలో ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థను వ్యూహాత్మకంగా ముందుకు నడిపిస్తాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.ఆర్ఎఫ్‌సీఎల్ కుటుంబం ఆయనకు స్వాగతం తెలిపింది.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు

# మరో ఆరు నెలల పాటు కొనసాగింపు....

## అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై చర్యలు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శి%చి%శి%డని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీదీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీదీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ట% )నుండి (%ట% ) మరియు 22 (2) (%ఖ) ఓ ( ఎ), ఓ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %దీశ ×ఠ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-07-2025 ఉదయం 6:00 నుండి 01-08- 2025 ఉదయం 6 గంటల వరకులి అమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు

# సంగారెడ్డి జిల్లా సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

## నాణ్యత పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కెమికల్ ఫ్యాక్టరీ ని సీజ్ చేయాలి -...ఐ కృష్ణ. ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సంగారెడ్డి జిల్లా పాశ మైలారం లో భవనం కూలి 37 మంది కార్మికులు మరణించారు మరి కొంత మంది కార్మికులు క్షతగాత్రులైనారు దీనికంతటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా భావించాలని అట్టి ఫ్యాక్టరీ పై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా పరిధిలోని 8వ కాలనీ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఐఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణలి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని సిగాసి కెమికల్ ఫ్యాక్టరీ లో 37 మంది కార్మికులు మరణించారు దీనికి ప్రధాన కారణం ఆ ఫ్యాక్టరీ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని తగిన జాగ్రత్తలు తీసుకోక పోవడం వలన 37 మంది కార్మికులు మరి కొంతమంది కార్మికులు క్షతగాతులు కావడానికి ప్రధాన కారణం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రమాదానికి కారణమైన సిగాసి కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ నరేష్, బి అశోక్, జిల్లా నాయకులు ఐ రాజేశం, ఎం కొమురయ్య , కాంపెల్లి మల్లేశం,ఈ లింగయ్య, ఎస్ నాగరాజు, కే రాజేశ్వరి, జి స్వామి, కె రాయమల్లు, రేశ్వంతు, పెద్ద లక్ష్మి ,రజిత, చిన్న లక్ష్మి , జి కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తక్కలపల్లిలో 15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తక్కలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు మంగళవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ భూమి పూజ చేసి, గ్రామంలో రూ.15 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 50 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో విస్తృతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆరు హామీల అమలుతోపాటు రైతులకు రుణమాఫీ, బియ్యం పంపిణీ, వడ్లకు బోనస్, ఇసుక ఉచితం, కటింగులు లేకుండా కొనుగోలు వంటి ఎన్నో ప్రజాసేవలు అందిస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. మరిన్ని అభివృద్ధి పథకాలు కొనసాగేందుకు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నుంచే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్లకు ఘన సన్మానం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

డాక్టర్స్ డే సందర్భంగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్పిటల్‌ల డాక్టర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సేవలను గౌరవిస్తూ ప్రతి ఒక్క డాక్టర్‌ను శాలువాతో సత్కరించి గిఫ్టులు అందించారు. వైద్య వృత్తి అనేది ఒక నిరంతర సేవా మార్గమని, మానవత్వాన్ని కాపాడే గొప్ప బాధ్యత అని ఎమ్మెల్యే తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహంకాళి స్వామి పాత పెల్లి ఎల్లయ్య డాక్టర్ అనిల్ కుమార్ శ్రీనివాస్ కార్పొరేటర్లు డివిజన్ నాయకులు, వైద్య శాఖ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. డాక్టర్లు ఈ సన్మానాన్ని గుర్తుగా భావిస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.



# ఈనెల 9న జరిగే జాతీయ కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో ఎన్టిపిసి కార్మికులు పాల్గొనాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జూలై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద సమ్మె బుక్లెట్స్ ను ఆవిష్కరించి, కార్మికులకు పంపిణీ చేశారు.అనంతరం యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి,నాంసాని శంకర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, దేశంలోనే అసంఘటిత రంగ కార్మికులకు గత తొమ్మిది సంవత్సరాల నుండి కనీస వేతనాలు పెంచకుండ, నిర్లక్ష్యం వహిస్తూ కార్మిక కుటుంబాలకు తీరని ద్రోహం చేస్తుందని దుయ్యబట్టారు.వెంటనే కనీస వేతనాలు సవరించి,26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఎన్టిపిసి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కాదాశి మల్లేష్, జి సంపత్, వి శ్రీనివాస్, ఈ నరేష్, రామస్వామి, ఆర్ సంపత్, ఎం రవి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా పమ్మి అశోక్ జన్మదిన వేడుకలు...





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 1 /వైరా (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ జన్మదిన సందర్భంగా వేడుకలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించడం ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసి యువతకు ఆదర్శంగా నిలిచి కాంగ్రెస్ పార్టీ నిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో తన కృషి ఎంతగానో ఉందని ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఈ నియోజకవర్గంలో పమ్మి అశోక్ అన్నను ఆదర్శంగా తీసుకొని యూత్ కాంగ్రెస్ లో మేము అందరం కొనసాగుతున్నామని ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులుగా తెలియజేస్తున్నాను అన్న ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో మరెన్నో పదవులు అన్నకు రావాలని ఆకాంక్షిస్తూ మరొకసారి యూత్ కాంగ్రెస్ తరఫున మరియు ఎన్ ఎస్ యు ఐ తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైరా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, వేముల కార్తీక్, మహేష్, దుర్గా, చింతల మహేష్, నాని, దుర్గా, పండు, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

### అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి ప్రతినిధి జూలై 1 అక్షరం న్యూస్



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీమీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు..... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడిగించామని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వాహకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-07-2025 నుండి 01-08-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీమీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ట% )నుండి (%ట% ) మరియు 22 (2) (%ఖ) ఓ ( ఎ), ఓ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %బీశీ ×ఱ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-07-2025 ఉదయం 6:00 నుండి 01-08- 2025 ఉదయం 6 గంటల వరకుని అమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు

## కట్టా కట్ట కృష్ణార్జున రావుకి ఘనంగా సన్మానం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/వైరా (అక్షరంన్యూస్)

మంగళవారం వైరా నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం కాంగ్రెస్ అనుబంధ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవర కొండ శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ సలహాదారులు కుదురు పాక శ్రీహరి ఆధ్వర్యంలో వైరా మండల కమ్మ జన సేవా సమితి మరియు కమ్మ వారి కళ్యాణ మండప అధ్యక్షులుగా ఎన్నికైన కట్ట కృష్ణార్జున రావు ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోఈ సంఘ వైరా మండల అధ్యక్షులు ఉప్పె వెంకటేష్ వైరా పట్టణ అధ్యక్షులు కేతవరపు నారాయణరావు కార్యదర్శి మంచి కంటి అప్పారావు సంఘ సభ్యులు శ్రీకాకుళం శ్రీరంగం, పాలపాటి వేణు, కుదురుపాక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో 100 మంది మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి రెయిన్ కోట్స్ పంపిణీ చేసిన.. కమీషనర్ చింతా వేణు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 1 /వైరా (అక్షరంన్యూస్)



వైరా మున్సిపాలిటీ ఆఫీసులో కమీషనర్ చింతా వేణు 100 మంది మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి, వాటర్ వర్క్స్ మరియు ఎలక్ట్రీషియన్ సిబ్బందికి రెయిన్ కోట్స్ మరియు ఆప్రాన్ అందజేశారు. ఈ రెయిన్ కోట్స్ వర్షాకాలంలో, చలి కాలంలో సిబ్బంది రక్షణగా ఉంటుందని, మెయిన్ రోడ్స్ ని శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు రేడియం స్టిక్కర్ ఉన్న ఆప్రాన్ ధరించి విధులు నిర్వర్తించాలని లేకపోతే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్'మెంట్ ఇంజనీర్ వెంకట్రావు రావు, నంద్రు నాగరాజు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్ హెచ్ పి ఎస్. 29వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...

### జెండా ఎగరేసిన రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్, జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ తల్లాడ (అక్షరంన్యూస్)





జూలై 1 న లంబాడి హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చలో ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం సోమ్లా నాయక్ తండ గ్రామంలో లంబాడి హక్కుల పోరాట సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనం గా రాష్ట్ర కార్యదర్శి, గుగులోత్.కృష్ణ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ధర్మసోత్. దశరథ్ నాయక్ వారు నిర్వహించారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా లంబాడి హక్కుల పోరాట సమితి.జాతీయ అధ్యక్షులు, వడిత్య.దాసు రామ్ నాయక్. రాష్ట్ర అధ్యక్షులు. గుగులోత్ రాజేష్ నాయక్ పిలుపుమేరకు.ప్రతి తండాలో "సంగారా భేరి లంబాడీ హక్కుల పోరాట సమితి జెండా ఎగురవేయాలని ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిస్తుంది. మిత్రులారా లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పిఎస్ )1997 జూలై 1న ఆవిర్భవించింది. మా తండాలో మా రాజ్యం గ్రామాలకు దూరంగా ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో మేమెంత మందిమో మాకంత వాటా కావాలనే నినాదంతో. వడిత్య. దాసు రామ్ నాయక్ నాయకత్వంలో అవర్భమిచ్చిన.లంబాడి హక్కుల పోరాట సమితి సంఘం పోరాట ఫలితంగా గత ముఖ్యమంత్రివర్యులు. కలవ కుంట్ల. చంద్రశేఖర్ రావు. కెసిఆర్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో 3000 వేలకు పైగా నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకొని మా తండాలో మా రాజ్యం లక్ష్యాన్ని సాధించామని. మేమెత మందిమో మాకంత వాటా కావాలని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లను పెంచాలని ఆరు శాతంగా ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి గత ప్రభుత్వంలో పెంచేల చేసుకున్నాం! ఇది లంబాడి హక్కుల పోరాట సమితి విజయం! ఆదేవిధంగా లంబాడీల భాష గోర్ బోలి ని 8 వ షెడ్యూల్లో చేర్చడం కోసం లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటంతో ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపే విధంగా చేసుకున్నాం, లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటం ఎన్నో సమస్యలను సాధించుకున్నం భవిష్యత్తులో నిరంతరంగా లంబాడి జాతి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడంలో ముందు వరుసలో ఉంటదని విద్యార్థుల, ఉద్యోగుల, రైతుల , మహిళల పక్షాన లంబాడి జాతికి ఏ అన్యాయం జరిగినా లంబాడి హక్కుల పోరాట సమితి. ఖమ్మం జిల్లా కమిటీ చూస్తూ ఊరుకోదని అందుకోసమే రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న లంబాడీలను ఐక్యం చేస్తూ భవిష్యత్తులో పోరాటంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు ముందుండాలని కోరుతున్నారు.లంబాడీల పై జరుగుతున్న దాడులను, కుట్రలను ఛేదించడం కోసం తండాల అభివృద్ధి లక్ష్యంగా రాబోయే రోజుల్లో మన తండాలను అభివృద్ధి పథంలో నడిపించాలి, మన భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వంపై జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నాం లంబాడి సంగారా భేరి .లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పిఎస్ )ఆవిర్భవించి 28 సంవత్సరాలు పూర్తి చేసుకుని 29వ సంవత్సరంలో అడుగు పెడు తున్న సందర్భంగా జూలై 1న పెద్ద ఎత్తున జెండా లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పిఎస్ ) నగారా భేరీ జెండాలు ఎగరవేసి సంబరాలు నిర్వహించుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు నిస్తున్నది మన తండాలలో లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలు రక్షించు కోవాలని,లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్, పెనుబల్లి మండల అధ్యక్షులు పాండు నాయక్, తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్ కల్లూరు మండల అధ్యక్షుడు నందు నాయక్. సత్తుపల్లి మండల అధ్యక్షులు. హసావత్ కృష్ణా నాయక్. వర్మావత్ మంగు నాయక్. నాగులు నాయక్. వసనాయక్. సోనీ బాయి బిక్కు నాయక్. కోమటి బాయి వాలీబాయి. దుర్గాబాయి. దుర్గి బాయి. జీజ బాయి. పద్మాబాయి. జ్యోతిబాయి. సుజాత బాయి. ఉమాబాయి. దివ్య బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ వైరా (అక్షరంన్యూస్)

వైరా లోని శాంతినగర్ లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు శ్రీ వాసవి నటరాజ భక్త బృందం వారిచే మంగళవారం హనుమాన్ చాలీసా నిర్వహించారు. భక్తులు ఆషాడ శుక్ల షష్ఠి నందు ఉదయం 9 గంటల నుండి భక్తులు పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం దేవాలయం పూజారి రాము భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు అనంతరం హనుమాన్ చాలీసా నిర్వహించిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ వి బికియా అర్చుడు టి రాము స్వామి పాల్గొన్నారు.

## ఎన్టిపిసి నుంచి ఎఫ్సీఐ వరకు ఇక సరికొత్త వెలుగులు...

### సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



నగరానికి కొత్త వెలుగులు తీసుకురావడానికి అధికారులు , ప్రజా ప్రతినిధులమంతా కలిసి కట్టుగా కృషి చేస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 2 కోట్ల 20 లక్షలతో ఎన్ టి పి సి సర్కిల్ నుండి ఆర్ ఎఫ్ సి ఎల్ వరకు నిర్మించిన సెంట్రల్ మీడియన్ , సెంట్రల్ లైటింగ్ వీధి దీపాలను మంగళ వారం సాయంత్రం వర్షం కురుస్తున్నప్పటికీ ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ ఫ్యాక్టరీల మధ్యలో ఉన్నా సరైన రోడ్డు , వీధి దీపాలు లేక ఖాజీపల్లి ,మాతంగి కాలనీ , ప్రగతి కాలనీ , గౌతమి నగర్ తదితర ప్రాంతాల వాసులు గత కొన్నేళ్లుగా చీకట్లో మగ్గుతుండడంతో పాటు అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని అన్నారు. ఈ ప్రాంతాల్లో చీకట్లు తొలగించి , రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక దృష్టి సారించి సెంట్రల్ మీడియన్ , సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నగర సుందరీకరణలో భాగంగా సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు ఎల్ ఇ డి లను కూడా ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. అనంతరం సెంట్రల్ మీడియన్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ , సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానందం , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , పాత పెల్లి ఎల్లయ్య భరత్ గౌడ్ కొలిపాక సుజాత , కవిత రెడ్డి భద్రయ్య బాల రాజ్ కుమార్ పాల్గొన్నారు

# సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేక స్థానం. ..

### జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ వైరా (అక్షరంన్యూస్)



సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేకమైన స్థానం ఉందని జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు తెలిపారు. వైరా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ వృత్తి ప్రజలకు దైవంతో సమానమని చెప్పారు సమాజంలో వైద్య వృత్తికున్న ప్రాధాన్యత ఇతర వృత్తులకు లేదని వైద్య నారాయణ హరి అన్నట్లుగా వైద్యులు రోగులు పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. సామాజిక దృక్పథంతో వైద్యులు రోగులకు సేవలందించాలని కోరారు. వైరా కి చెందిన ప్రముఖ వైద్యులు మురళీకృష్ణ హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ పీఎంజేఎఫ్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతులను సీనియర్ వైద్యులు డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి కవిత దంపతులను సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి డాక్టర్ నీలా సతీష్ కుమార్ ఆశాజ్యోతి దంపతులను మరియు డాక్టర్ పెంట్యాల భాస్కరరావు డాక్టర్ మోహన్ రావు శారద నర్సింగ్ హోమ్ చైర్మన్ డాక్టర్ దారెల్లి కోటయ్య డెంటిస్ట్ డాక్టర్ దారెల్లి హరిత లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు అప్పాల మీస్ట్ ఉంచు శ్యాంబాబు డాక్టర్ రవిచంద్ర లను లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం మరియు గాట్ టీం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా రీజియన్ ఛైర్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు జిల్లా ఉమెన్స్ సెలబ్రేషన్స్ కోఆర్డినేటర్ ఉండ్రు వరలక్ష్మి లైసెన్ విత్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ నూకల శ్రీనివాసరావు క్లబ్ వైస్ ప్రెసిడెంట్ టు ఏపూరి రాజారావు క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ గాట్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ కొల్ల రాంబాబు లయన్స్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ కట్ల సురేష్ అబ్బూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఆర్ఆర్ఆర్ ను సన్మానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 జూలై/ అక్షరం న్యూస్ : పర్యటనలో భాగంగా స్థానిక ఇల్లందు గెస్ట్ హౌస్ లో ఉన్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి ని ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా భాద్యతలు చేపట్టిన నాగా సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సత్కరించారు. నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితిని వివరించిన నాగా సీతారాములు కార్యకర్తల్లో మనోధైర్యం నింపి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికల్లో నిలిపి గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కరీం పాషా, ఆకునూరి కనకరాజు, ఓబీసీ టౌన్ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల వెంకట యాదవ్, సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల బోన్‌లెస్ కటింగ్ ద్వారా పోషకాహారం, ఆదాయం పెంచుకునే మార్గాలను వివరించిన కలెక్టర్

- చేపల బోన్‌లెస్ కట్ విధానం పై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం, ఆదాయ మార్గాలను ఎలా పెంచుకోవచ్చో వివరించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 జూలై /అక్షరం న్యూస్: కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఫిష్ వ్యాపారులు, మత్స్యకారులతో కలిసి "చేపలను బోన్‌లెస్‌గా (ముళ్ల లేకుండా) తయారు చేసే విధానం" పై ప్రత్యక్ష ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. ఈ విధంగా చేపలను బోన్‌లెస్‌గా తయారు చేయడం ద్వారా వాటి మార్కెట్ విలువ పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ విధానం నేర్చుకోవడం ద్వారా మత్స్యకారులు, ఆదివాసీ సముదాయాలు, చేపలపై ఆధారపడి జీవించే కుటుంబాలు, (ఎస్ హెచ్ జి ) మహిళలు తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. బోన్‌లెస్ చేప ముక్కలను పిల్లలు, పెద్దలు సులభంగా తినగలిగే విధంగా ఉండటంతో మంచి పోషకాహారం అందించే అవకాశం ఉందని వివరించారు.బోన్‌లెస్ చేప ముక్కల ద్వారా చికెన్ టిక్కా లాంటి రక రకాల వంటకాలు, ఐటమ్స్ తయారు చేసి, చేపలకు కొత్త విలువ చేర్చవచ్చని తెలిపారు. తద్వారా చేపలను తినే ప్రజలకు కొత్త రుచులు అందించడం, ఆదాయాన్ని పెంచుకోవడం సాధ్యమవుతుందన్నారు.అలాగే, చేపల తలలు మరియు మిగిలిన భాగాలతో పోషక విలువ గల రుచికరమైన సూప్ తయారు చేసి జిల్లావాసులకు అందించడం ద్వారా ఆరోగ్యం, ఆదాయం రెండూ సంపాదించుకోవచ్చునని, అలాగే మిగిలిన వ్యర్థాలను ఎరువుగా వాడటం ద్వారా పర్యావరణం పరిరక్షణతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ ప్రయత్నం ద్వారా మత్స్యకారులు, ఫిష్ వ్యాపారులు,(ఎస్ హెచ్ జి ) మహిళలు తమ సామర్థ్యాన్ని పెంచుకొని, ఆరోగ్యకరమైన ఆహారం అందించడంతో పాటు ఆదాయ మార్గాలను కూడా విస్తరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ విధానాన్ని ప్రోత్సహించి మరిన్ని కుటుంబాలు లబ్ధిపొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

## జులై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /1 జూలై /అక్షరం న్యూస్ : ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

- బాలకార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి.
- బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహారించాలి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 జూలై /అక్షరం న్యూస్: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఈ రోజు ఆపరేషన్ ముస్కాన్-%శ×% అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు.పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్-%శ×%లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు.గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్ లో 40 మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు.ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్-%శ×% నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ గారి ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-%శ×% బృందాలలో నియమింపబడిన పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో స్థానిక (పి ఆర్) ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు.గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు.బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు.కిరాణషాపులలో,మెకానిక్ షాపులలో,హెూటళ్లలో,ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన,వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా భిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనీనా,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిపీఓ హరి కుమారి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్ మరియు ఎస్సైలు రమాదేవి,విజయ కుమారి, ఏసోబు,సూర్యం మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.


## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి

- కార్మిక సంఘాల నాయకుల డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 జులై/ అక్షరం న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్దమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని,దానిలో భాగంగానే జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ పిలుపుని జిల్లా లో అత్యంత జయప్రదంగా నిర్వహించాలని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో ఉన్న వివిధ కార్మిక పని ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేయడం జరిగింది. కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్య రమేష్, గిద్దడి నాగేష్, సంజీవ్, కాలంగు నాగభూషణం లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి,కార్మిక భద్రథ కి,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం ముజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అన్నారు.కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి,వారి ఆదాయాలను మరింత రెట్టింపు ఛేయడానికి,కార్మిక వర్గం ముల్గులు పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.ఇప్పటికే దేశం లోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రుడుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడాది పాలను పూర్తైనా సందర్భం లో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారన్నారు.కాంగ్రెసు పాలిత కర్ణాటక,రాజస్థాన్ లలో నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు రంగం సిద్దమ్ చేశారన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా,కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బదులకు గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో అత్యంత జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ షాపింగ్ మాల్స్, ఆటో మొబైల్ కంపెనీల యాజమాన్యాలకు సమ్మె నోటీస్ లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుని ఆరోగ్య ఖర్చులకు సహాయం చేసిన మిత్రులు



చొప్పదండి / కరీంనగర్,జులై 01 (అక్షరం న్యూస్) తమ చిన్ననాటి మిత్రుడు సహ విద్యార్థి కల్లెపెల్లి విజయ్ అనారోగ్యం తో బాధ పడుతున్నాడని తెలిసి, తోటి విద్యార్థులందరూ కలసి 43,000 రూపాయలు జమ చేసి ఇచ్చినారు.

## విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్..
- సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి..
- మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1 (అక్షరంన్యూస్)

కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు. ఆంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు వంద శాతం టీకాలు వేయించాలని అన్నారు. కలెక్టర్ పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణ కుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చు...





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు..
- వైద్య రంగంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంయుక్తంగా కృషి చేయాలి..
- జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1( అక్షరంన్యూస్)

ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చని, అనారోగ్యంతో ఉంటే అదే పెద్ద సమస్యగా తయారు అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పవిత్రమైన వైద్య వృత్తి చేస్తూ నేడు మనం వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. చిన్నతనం నుంచి చాలా మంది పిల్లలకు డాక్టర్ కావాలని ఆశ ఉంటుందని అన్నారు. మనకు ఆరోగ్యం బాగుంటే బయట వంద సమస్యలు కనిపిస్తాయని, అదే అనారోగ్యంగా ఉంటే ఆ ఒక్కటే పెద్ద సమస్య అవుతుందని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటే కనపడే బయటి వంద సమస్యలను కూడా మనం పరిష్కరించు కోవచ్చని అన్నారు. ఆరోగ్యంగా లేకుండా ఎన్ని ఆస్తులు ఉన్నా వృధా మాత్రమేనని అన్నారు. అటువంటి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యులు తీవ్రమైన ఒత్తిడిలో సైతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించిన సమయంలో ఆ దేవుడి రూపంలో వైద్యుడు మనకి నయం చేసి పునర్జన్మ కల్పిస్తారని అన్నారు. రోగుల పట్ల మరింత మానవతా దృక్పథంతో మనమంతా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి వైద్యులకు వంద శాతం అవసరమైన మద్దతు అందిస్తామని, ప్రతి ఒక్కరూ సంయుక్తంగా పనిచేసి ఖమ్మం జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని, పేదలందరికీ మంచి వైద్యం అందాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం వైద్యులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి సీనియర్ వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూలి పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ 24 గంటల పాటు రోగులకు మెరుగైన చికిత్స అందించాలని తపించేవారని, ఆ స్ఫూర్తితో మనమంతా పనిచేయాలని తెలిపారు.ఖమ్మం జిల్లాలో వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. సాధారణ ప్రసవాలు పెంచుతూ సిజెరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రస్తుతం కృషి చేస్తున్నామని అన్నారు. టీబీ నియంత్రణలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు లభించిందని అన్నారు.ఆరోగ్యమే మహా భాగ్యమని, కలెక్టర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు కూడా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో లిలిడి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూలి కరోనా, వరదల సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని వైద్యులు కలిసి అద్భుతంగా పనిచేశారని అన్నారు. వ్యాధిని ట్రీట్ చేయడం కంటే వ్యాధి రాకుండా నివారించడం చాలా ఉత్తమమని అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు డాక్టర్ కృపా ఉషశ్రీ, ఐ.ఎం.ఏ. ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణ రావు, సెక్రటరీ జగదీష్, డాక్టర్ లు డాక్టర్ బి. శ్రీనివాస్ రావు, చందు నాయక్, వెంకటరమణ, బెజవాడ సైదులు, బిందు శ్రీరామారావు, మోతియా, తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ రత్న మనోహర్, సంబంధిత పిహెచ్సి,యూపీఎస్సీ వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) జూలై 01:

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్లబ్ కార్యదర్శి కడారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులతో పాటు గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యులకు శాలువాతో సన్మానం చేశారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైద్యో నారాయనో హరి వైద్యులు చేసే సేవలు మరువలేని అని వారు కొనియాడారు. కార్యక్రమంలో పూర్వ జోనల్ చైర్మన్ కురెల్లి ఉపేందర్ గుప్తా,కోశాధికారి యండి రహీం,పూర్వ అధ్యక్షులు లక్ష్మీనారాయణ,ప్రదీప్, బచ్చు శ్రీనివాస్, మర్కలా మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జూలై 8 లోపు ఇంగ్లీష్ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలి.....

- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 1 (అక్షరంన్యూస్)

జూలై 8 లోపు ఇంగ్లీష్ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నందు 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థినులకు ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు ఇంగ్లీషు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ గా (01) పని చేయుటకు ఆసక్తి గల లేడీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తులు జూలై 8 సాయంత్రం 5.00 గంటల లోపు కార్యాలయ పని వేళల్లో ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం (ఐడిఓసి, వివి పాలెం రూమ్ నెంబర్ ఎస్ 30) ఖమ్మం నందు సమర్పించాలని, గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, కాంట్రాక్టు, రెసిడెన్షియల్ టీచర్ నియామకం ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్ జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించిన... తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ తల్లాడ (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నందు డాక్టర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే నివాసం వద్ద టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గా నియమితులైన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ని మర్యాదపూర్వకంగా కలుసుకొని వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క సమస్యలను వెంటనే తీరుస్తూ సత్తుపల్లి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ముందుకు తీసుకెళు తున్న శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఎల్లప్పుడూ ప్రజల యొక్క ఆశీస్సులు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధం రమేష్, గొడుగు నూరి శ్రీనివాసరెడ్డి, చిన్నంశెట్టి శ్రీనివాసరావు , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్కే జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు కు ఘన సన్మానం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ వైరా (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైనటువంటి కట్ల రంగారావు నిమంగళవారం వారి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా ప్రముఖ యూత్ కాంగ్రెస్ నాయకులు గూడ పురుషోత్తం ,యామాల కిరణ్ కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోతులు కుక్కల బెడద నుండి పట్టణ ప్రజలను రక్షించండి




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 1/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని వా ర్డులలో కుక్కలు కోతులబెడదతో పట్టణ ప్ర జలు చిన్నారులు అనేకరకాలుగా ఇబ్బం దులకు గురవుతున్నారని దీనిపై మున్సిప ల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవా లని ఎల్లారెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షుడు అ గల్ దివిటి రాజేష్ ఆధ్వర్యంలో బిజెపి నా యకులు సోమవారం మున్సిపల్ కమిష నర్ మహేష్ కు వినతి పత్రాన్ని అందజేశా రు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని వార్డులలో గత కొ న్ని రోజులుగా కోతులు కుక్కలు గుంపులు గుంపులుగా వచ్చి ప్రజలను మహిళలు చి న్నారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తు న్నాయని మునిసిపల్ అధికారులు వెంట నే స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారుఈకార్యక్రమంలో పట్టణ అద్యక్షు డు అగల్ దివిటీరాజేష్ మాజీ సర్పంచ్ బ త్తిని దేవేందర్ ప్రధాన కార్యదర్శి కుచుల కంటిశంకర్ శ్రీను ఉపాధ్యక్షుడు వంగపల్లి కాశీనాథ్ సినీయర్ నాయకుడు సత్యం త దితరులు పాల్గొన్నారు

## గోపాల స్వామి బీటీ రోడ్డు పనులను పూర్తి చేయండి

- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 01: మండలంలోని గోవర్ధనగిరి-గోపాల్ స్వామి తండా బీటీ రోడ్డు నిర్మాణ పనులనుత్వరగా పూర్తి చేసి కంకర కష్టాల నుండి గట్టెక్కించాలని సంబందిత కాంట్రాక్టర్కు తండావాసులు మొర పెట్టుకుంటున్నారు. గోవర్ధనగిరి నేషనల్ హైవే నుండి గోపాలస్వామి తండా వరకు నిర్మించే మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు కోసం కంట్రాక్టరు కం కర పరచి బీటిని మరిచారు. దీంతో తండావాసులు కంకర పరిచిన రోడ్డు గుండా వెళ్లడానికి నరకయాతన అనుభవిస్తున్నారు. కంకర రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారని తండావాసులు అందోళన వ్యక్తం చేసు న్నారు. ఈ మేరకు తండావాసులు మంగళవారం రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తండావాసులు మాట్లాడుతూ ఇప్పటికైనా సంబందిత అధికారులు, కంట్రాక్టర్ స్పందించి బీటీ రోడ్డు నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ధరావత్ శంకర్ నాయక్, బానోతు విజయ్ కుమార్. భూక్య బిక్షపతి, పాండ్యా, రూప్సింగ్, జయరాం, గుగులోతు అమ్రు, వాగీయ, పాప్సింగ్, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య సంరక్షణ పాలసీలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 01: ఆరోగ్య సంరక్షణ పాలసీలపై డాక్టర్లు ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని సెంట్రల్ బ్యాంకు మేనేజర్ యు.ప్రవీణ్ కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మండలంలోని కోమల్ల ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు ఇంజమామ్ ఆలీ, పావనను కంచనపల్లి సెంట్రల్ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ కుమార్ మం గళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ పాలసీలు సెంట్ సంజీవని, సెంట్ సాలరీ, సెంట్ క్వీన్, సుకన్య సమృద్ధి పాలసీలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలన్నారు.

## విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలి మాధవి



ఓదెల/ పెద్దపల్లి జులై 01(అక్షరం న్యూస్) విద్యార్థులకు చదువుతోపాటు జాతీయస్థాయికి క్రీడలను ప్రోత్సహించి తల్లిదండ్రుల గ్రామస్తులతో కలిసి పాఠశాల అభివృద్ధికి భాగస్వామ్యం కావాలని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో దాసరి పద్మ అన్నయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో ఓదెల ప్రాథమిక పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు అదేవిధంగా పాఠశాలలు విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించారుఈ సందర్భంగా డిఇఓ మాధవి మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం పెరగాలని పోటీ తత్వం పేరిగినప్పుడే విద్యార్థులు 100% ఉత్తీర్ణ అవుతారని అన్నారు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో పిల్లల అభ్యాసన సామర్థ్యాలుపెరుగుతాయని దానిమీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు పదవ తరగతి విద్యార్థులకు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని పూర్తి అయిన పాఠశాలలను ఎప్పటికప్పుడు చదువుకొని సందేహం నివృత్తి చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై రమేష్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రెండు రోజులుగా బస్తాల కట్టలతో గోడౌన్ లోనే ఉన్న వాహనాలు.

- సివిల్ సప్లై జిల్లా మేనేజర్ పై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు ...





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని గంగదేవి పాడు సొసైటీ లో సంచుల్లో అక్రమాలు జరిగాయని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ పై గంగదేవి పాడు సొసైటీ అధ్యక్షులు తూము వీరభద్రరావు జిల్లా జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు లోవ్యవసాయ సీజన్లో సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు చేసే సమయంలో సివిల్ సప్లై అధికారులు సొసైటీలకు ఖాళీ సంచులను పంపిణీ చేసే సమయంలో అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడి మిల్లర్లతో కుమ్మక్కై సొసైటీలను గుదిబండగా మార్చాలని తల్లాడ మండలం గంగదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు మంగళవారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళ్తే ఈ ఏడాది గంగపాడు సొసైటీకి ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసే సమయంలో 50% కొత్త బస్తాలు 50 శాతం పాతవి అందించాల్సి ఉండగా 20 శాతం కూడా కొత్త బస్తాలు పంపిణీ చేయకుండా పాత సంచులు దెబ్బతిన్న సంచులను సొసైటీలకు పంపించి ఆనందం పొందారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాదాపు సొసైటీకి రెండు లక్షలు పైగా సంచులను సొసైటీ పరిధిలో కొనుగోలు చేసిన కేంద్రాలకు తరలించగా దాదాపు 13వేల సంచులు చినిగినవి పాతవి ఉండటంతో వాటిని ఈనెల 30వ తేదీన ఖమ్మం సమీపంలోని బసాపురం గోడౌన్ లోకి రెండు వాహనాల్లో బస్తాలను తరలించగా వాటిని దింపుకునేందుకు సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నిరాకరించి నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని తెలిపారు. తమ సొసైటీలో బస్తాలు ఖాళీ సంచులను నిల్వ చేయాలంటే స్థలం లేకపోవడంతో తాము సంచుల్ని తీసుకొచ్చిన గోడౌన్ కు తరలించగా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తాము బస్తాల కట్టకు హమాలీలకు పది రూపాయలు చెల్లిస్తుండగా, బసవపురంలో మాత్రం 40 రూపాయలు హమాలీలకు చెల్లించాల్సి ఉంటుందని, దీనిపై కూడా సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు రోజుల నుండి రెండు వాహనాలు బసాపురం గోడౌన్ లోనే మూలుగుతున్నాయని, కిరాయి భారంగా మారనుందని అధికారులు చర్యలు చేపట్టాలని సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు కి ఘనంగా సన్మానించిన ...ఆర్యవైశ్య సంఘం ప్రముఖ నాయకులు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ వైరా (అక్షరంన్యూస్)

టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైనటువంటి కట్ల రంగారావు ని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖ నాయకులు కొప్పురావు శబరి నాథ్ ,కొమిరిశెట్టి శ్రీధర్, తెల్లాకుల సందీప్, కటకం శివ, ఉటుకుల రాజువారు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఆరు ట్రాక్టర్ల ఇసుక డంప్ సీజ్



జనగామ జిల్లా/రఘునాదపల్లి/(అక్షరంన్యూస్)జూలై 01: మండల కేంద్రంలో ఆరు ట్రాక్టర్ల ఇసుక డంప్ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ మంగళవారం సీజ్ చేశారు. మండల కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో సర్వీస్ రోడ్డు పక్కన తుమ్మ జోజి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన సుమారు ఆరు ట్రాక్టర్ల ఇసుక డంప్ను రెవెన్యూ అధికారలతో పాటు పోలీసులు పరిశీలించి, ఎలాంటి అ తులు లేకుండానే ఏర్పాటు చేసిన ఇసుక డంప్ గుర్తించి సీజ్ చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కుమార స్వామి, ప్రణ రంగు రాజు, శ్రీనివాస్ రెడ్డి. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట కృష్ణార్జున రావును సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు..

- కమ్మ జనసేన సమితి అధ్యక్షులుగా కట్టా కృష్ణార్జునరావ్
- ఉపాధ్యక్షులుగా మేదరమెట్ల శ్రీనివాసరావు.. ఘనంగా సన్మానం





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 1/ వైరా (అక్షరంన్యూస్)

వైరా కమ్మజన సేవాసమితి నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టా కృష్ణార్జునరావ్ మేదరమెట్ల శ్రీనివాస్ రావులను వైరా మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి ఆధ్వర్యంలో వైరాలో వారి నివాసము నందుఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటందుకు ఇరువురు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు నాయకులు మాదినేని దుర్గాప్రసాద్ అప్పం సురేష్ ఎదునూరి శ్రీను తోటకూర వీరబాబు యాదవ్ కారుకొండ బోస్ కామినేని శ్రీనివాసరావు వాసిరెడ్డి రవి , పరుచూరి రామారావు దంత బోయిన వెంకటేశ్వరావు నాయి బ్రాహ్మణ నాయకులు శ్రీనివాసరావు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- రాష్ట్ర సెర్ప్ అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాత్యా యని




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 01: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందని రాష్ట్ర సెర్ప్ అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాత్యాయని దేవి అన్నారు. మంగళవారం జరిగిన మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్యను ఈసీ సమావేశానికి ఆమె ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు మండల సమాఖ్య, గ్రామ సంఘాల పని తీరు, బుక్ కీపర్లు, సీఆర్పీ నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కాత్యాయని దేవి మాట్లాడుతూ నవభారతి మండల సమాఖ్య పని తీరు భేష్ గా ఉందని అభినందించారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తు ఆర్థికంగా నిలదొక్కుకుని సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందడానికి అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే అక్ష్యంతో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, మహిళలు ప్రభుత్వ ప దకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ డైరెక్టర్ నవీన్, డీఆర్డీవో ఎన్.వసంత, ఏపిడిలు ఎండి.నూరోద్దిన్, రవిందర్ రావు, డిపిఎంలు బి.శ్రీనివాస్, కరుణాకర్, ఎపిఎంలు కె.సారయ్య, మురాదు సీసీలు రీనావతి. సంపత్. ఎల్లస్వామి, సరోజన, ఉమ, భాగ్యలక్ష్మి, నవభారతి మండల సమాఖ్య అధ్యక్షురాలు కె.వసంత. హైమావతి, శ్యామల, తదితరులు పాల్గొన్నారు

## స్మార్ట్ కిడ్జ్ లో చిన్నారులు వైద్యులైన వేళ




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 1( అక్షరంన్యూస్)

ఖమ్మం స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు వైద్యుల వేషధారణలో పలు రకాల వైద్య సేవలు అందిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. వైద్యశాలలో డాక్టర్లు నిర్వహించే వివిధ రకాల వైద్య పరీక్షల నమునాలను చిన్నారులు ప్రదర్శించారు. థర్మా మీటర్ తో జ్వరం పరీక్షించడం, ముక్కు, చెవులను, నాడీని పరీక్షించి వైద్య సలహాలు ఇవ్వడం , ఆపరేషన్ థియేటర్లో వైద్యులు నిర్వహించే నమూనా పరీక్షలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ వైద్యులు ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను రక్షిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో తాము ఇబ్బందులు పడుతూనే వేలాదిమంది రోగులను రక్షించి ప్రాణదాతలయ్యారని తెలిపారు. మనదేశ ప్రాచీన చరిత్రలో ప్రముఖ ఆయుర్వేద నిపుణులు ధన్వంతరి మొదలుకొని ప్రస్తుతం అత్యాధునిక వైద్యుల వరకు మన దేశ వైద్య కీర్తిని చాటి చెప్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు మరువలేనివి

- తాజా మాజీ ఉప సర్పంచ్ పర్శరాములు గౌడ్



కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 01(అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ లో వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తాజా మాజీ ఉప సర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్, మోకాళ్ళ రాములు (డీలర్) ఆద్వర్యంలో గ్రామ వైద్యుడు కొండ శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా పర్శరాములు గౌడ్ మాట్లాడుతూ ....సమాజ సేవలో ప్రజల ప్రాణాలు కాపాడే ప్రత్యక్ష దైవాలుగా వైద్యులు ముందుంటారని, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవి అని కోనియాడారు.ప్రజారోగ్యం కోసం వైద్యులు చేసే కృషి వెలకట్టలేనిదని చరిత్రలో గుర్తుండిపోయేలా వైద్యుల కోసం ఒక రోజు ఏర్పాటు చేసుకుని సన్మానించుకోవడం ఎంతో గొప్ప విషయమని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ నూతన అధ్యక్షుడిని కలిసిన ఖమ్మం నేతలు...

- పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు...





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 1 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ తెలంగాణ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన ఎన్. రామచంద్రరావు, అలాగే బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన పొంగులేటి సుధాకర్ రెడ్డిలను ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు సోమవారం హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పక్షాన అభినందనలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో బీజేపీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీజేపీ నేతలు కూడా పాల్గొని ఇద్దరు ప్రముఖులకు అభినందనలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం..

- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- లక్ష్మీదేవిపల్లి మండలంలో పలుచోట్ల ఆత్మీయ సమావేశాలకు హాజరు..
- వర్షంలోనూ కొనసాగిన ముమ్మర పర్యటన..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 1 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుని.. సత్తా చాటుదామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండలంలోని బంగారు చెలక, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల, లక్ష్మీదేవి పల్లి, చాతకొండ, సీతారాంపురం, తెలగ రామవరం, హేమచంద్రాపురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాలకు హాజరయ్యారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తున్నా.. పలుచోట్ల తడుస్తూ కూడా సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు.


స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి మరోసారి గట్టిగా బుద్ధి చెబుదామని కోరారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింతగా వివరించాలన్నారు. రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇళ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ.4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు భారత్ ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు

### ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరగనున్న మ్యాచ్

### నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తున్న ఇరు జట్ల ఆటగాళ్ళు



భారత్ ఇంగ్లండ్ జట్ల మధ్య రెండో టెస్టు బుధవారం (జూలై 2న) ఆరంభం కానుంది. ఎడ్జ్ బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఇరు జట్లు కూడా ఈ మ్యాచ్ లో విజయం సాధించాలనే పట్టుదల మీద నెట్స్ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తొలి టెస్టులో విఫలం అయిన శార్దుల్ ఠాకూర్, సాయి సుదర్శన్‌లను పక్కన పెట్టాలనే యోచనలో టీమిండియా మేనేజ్ మెంట్ ఉన్నట్లు తెలుస్తుంది. తొలి టెస్టులో శార్దుల్ ఠాకూర్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కలిపి కేవలం 4 పరుగులు చేశాడు. రెండు వికెట్లు మాత్రమే తీశాడు. ఇక సాయి సుదర్శన్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయ్యాడు. రెండో ఇన్నింగ్స్ లో 30 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. అయితే జట్టు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వీరిద్దరిని పక్కన పెట్టాలనే ఉద్దేశంలో టీమిండియా ఉంది. వీరిద్దరి స్థానాల్లో నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్‌లు తుది జట్టులో వచ్చే అవకాశం ఉంది. ఇక తొలి టెస్టు మాదిరే రెండో టెస్టులోనూ బరిలోకి దిగే ప్లేయింగ్ ఎలెవెన్‌ను 48 గంటల ముందుగానే ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. టీమిండియా ఇప్పటి వరకు తుది జట్టును ఒక్కసారి కూడా ముందుగా ప్రకటించలేదు. కానీ, ఇంగ్లండ్ అలా కాదు.. ముందే ప్రకటించింది. ఇక రెండో టెస్టులో జోఫ్రా ఆర్చర్‌కు తుది జట్టులో చోటు కల్పించలేదు. తొలి టెస్టులో బరిలోకి దిగిన జట్టుతోనే బరిలోకి దిగనుంది.తొలి టెస్టులో నెగ్గిన ఇంగ్లండ్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో కొనసాగుతుంది. ఈ క్రమంలో రెండో టెస్టులో ఓడినా వారికి పెద్దగా నష్టం జరగదు. దాంతోనే ఇంగ్లండ్ జోఫ్రా ఆర్చర్‌ను పక్కన పెట్టి ఉండొచ్చు. విన్నింగ్ టీమ్‌ను ఎందుకు మార్చడం అనే ఉద్దేశంలో కూడా ఇంగ్లండ్ మేనేజ్ మెంట్ ఉండొచ్చు. ఇక తొలి టెస్టులో ఇంగ్లండ్ తరఫున ఒలీ పోప్, బెన్ డకెట్‌లు సెంచరీలు బాదారు. క్రాలీ, బ్రూక్, రూట్, స్టోక్స్‌లు ఆకట్టుకున్నారు. ఇక బౌలింగ్ లో టంగ్, కార్స్, స్టోక్స్‌లు రాణించారు. ఈ క్రమంలో రెండో టెస్టులో కూడా ఇదే తరహా ప్రదర్శన ఇవ్వాలనే యోచనలో ఇంగ్లండ్ ఉన్నట్లు తెలుస్తుంది.ఇక పిచ్ విషయానికి వస్తే.. నాలుగో ఇన్నింగ్స్ కష్టంగా ఉంటుంది. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ నాలుగు ఇన్నింగ్స్‌ల సగటును చూస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో 310 పరుగులు.. రెండో ఇన్నింగ్స్ లో 280 పరుగులు.. మూడో ఇన్నింగ్స్‌లో 230 నుంచి 250 పరుగులు.. నాలుగో ఇన్నింగ్స్‌లో 170 నుంచి 200 పరుగుల మధ్య ఉంది.

ఇంగ్లండ్ తుది జట్టు :జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జెమీ స్మిత్, క్రిస్ వోక్స్, కార్స్, టంగ్, బషీర్

టీమిండియా తుది జట్టు (అంచనా) : శుబ్ మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, బుమ్రా/అర్ష్ దీప్ సింగ్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ

# రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రం

### గ్రామీణ నేపథ్యంలో కొత్తపల్లిలో ఒకప్పుడు




ప్రస్తుతం వైవిధ్యమైన కథలతో ప్రయోగాలు చేస్తున్న రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ సినిమా పేరే ఆసక్తికరంగా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అని పెట్టారు. గ్రామీణ నేపథ్యం తో సాగే ఈ భావోద్వేగ కథ వెనక సున్నితమైన సామాజిక సందేశం కూడా ఉంది. ఈ చిత్రానికి ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' వంటి చిన్న సినిమాలతో పెద్ద సెన్సిబుల్ హిట్స్ అందించిన ప్రవీణ, ఈసారి మరింత లోతైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కథలో గ్రామీణ యువకుడు తన జీవితంలో ఎదురైన ఓ అనూహ్య సంఘటన, తరువాత ఎదుర్కొన్న ప్రయాణాన్ని చూపించ నుంది. మారుతున్న సమాజంలో గ్రామీణ సంస్కృతి, విలువలు, సంబంధాలు ఎలా మాయమవుతున్నాయనే విషయాన్ని ఈ చిత్రం లోతుగా చూపనుంది. కాగా ఈ మూవీలో రానా, పూర్తి గ్రామీణ గెటప్‌లో కనిపించనున్నాడు. ఇప్పటి వరకు చూడని ఓ మెలోడ్రామా టిక్, ఎమోషనల్ కోణంలో రానా నటనను ఈ సినిమాలో చూడబోతున్నాం. మేకర్స్ చెబుతున్న దానివల్ల ఇది రానా కెరీర్‌లో కొత్త మలుపు కావొచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు లాస్ ఏంజిల్స్‌కి చెందిన అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ విజువల్స్ అందిస్తుండగా, ఈ 'కొత్తపల్లిలో ఒకప్పుడు' త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే టైటిల్ పాయింట్, కాన్సెప్ట్ విషయంలో మంచి బజ్ క్రియేట్ అవ్వగా. ఇప్పుడు చూడాల్సిందల్లా ఈ కొత్త ప్రయోగం రానాకు హిట్ అందిస్తుందా లేదా అన్నది.


# ట్రైలర్స్‌తో దూసుకుపోతున్న తమ్ముడు




టాలీవుడ్‌స్టార్ హీరో నితిన్ 'తమ్ముడు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. చివరిగా రాబిన్ హుడ్‌తో ప్రేక్షకులని పలకరించగా, ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దీంతో ఇప్పుడు దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా తమ్ముడు సినిమా చేశారు. ఇది జూలై 4న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇంటర్వ్యూలు, ప్రీ రిలీజ్ ఈవెంట్స్ ఇలా సినిమాపై ఆసక్తిని కలిగించే ప్రయత్న చేశారు. మరో రెండు రోజులలో తమ్ముడు చిత్రం విడుదల కానుండగా, చిత్ర బృందం రిలీజ్ ట్రైలర్ కొద్ది సేపటి క్రితం విడుదల చేసింది. నేను పుట్టినప్పుడే మా అమ్మ చనిపోయింది.. అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది.నాకు అమ్మ అయిన నాన్న అయిన అన్నీ మా అక్కే అనే డైలాగ్ ఈ మూవీ సిస్టర్ సెంటిమెంట్‌తో రూపొందుతుంది అని తెలియజేస్తుంది. ట్రైలర్ ఎమోషన్స్, యాక్షన్ తో నిండిపోయింది. మూవీపై భారీ అంచనాలే పెంచింది. ఈ చిత్రం నితిన్‌కి తప్పక మంచి హిట్ ఇస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇందులో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ, స్వాశిక కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్రంలో నితిన్ కి అక్కగా ఒకప్పటి హీరోయిన్ లయ నటిస్తుండగా, ఈ చిత్రంతోనే రీ ఎంట్రీ ఇస్తుంది. మూవీకి సంబంధించిన విడుదలైన టీజర్, పాటలు, ట్రైలర్ లకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు ఈ ట్రైలర్ కూడా ఆకట్టుకుంది. అయితే పవన్‌కు వీరాభిమాని అయిన నితిన్ ఇదే టైటిల్‌తో సినిమా చేశారు. సినిమా టైటిల్ ఒక్కటే అయినప్పటికీ స్టోరీలు మాత్రమ వేర్వేరుగా ఉండనున్నాయి. అయితే ఈ సినిమా టైటిల్ వాడడం పట్ల తాను సంతోషంగా లేనని నితిన్ రీసెంట్‌గా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ కథకు ఆ టైటిల్ మాత్రమే న్యాయం చేస్తుందని ప్రొడ్యూసర్ దిల్ రాజు, డైరెక్టర్ వేణు శ్రీరామ్ భావించి పట్టుబట్టి మరీ తనను ఒప్పించినట్టు నితిన్ చెప్పుకొచ్చారు.



# ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్'





### రాజీవ్ హత్య ఆధారంగా మూవీ

మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హత్య ఆధారంగా 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్'ను జాతీయ అవార్డు గ్రహీత నాగేష్ కుకునూర్ తెరకెక్కించారు. అనిరుధ్య మిత్ర బెస్ట్ సెల్లింగ్ పుస్తకం 'నైన్టీ డేస్' నుంచి ఈ సిరీస్‌ను నగేష్ కుకునూర్ రూపొందించారు. ఆ కేసుని ఛేదించే క్రమంలో ÷ూఎ÷ుకి నాయకత్వం వహించిన వారు ఆ.ఖీ. కార్తీకేయన్. ఆయన పాత్రను అమిత్ సియాల్ పోషిస్తున్నారు./ ఈ మేరకు అమిత్ సియాల్ మాట్లాడుతూ..'ఒక నటుడికి ఇలాంటి ఓ గొప్ప పాత్రను పోషించే అవకాశం రావడం అదృష్టం.కార్తీకేయన్ లాంటి గౌరవప్రదమైన, దృఢ నిశ్చయం ఉన్న వ్యక్తిని పాత్రను బాధ్యతతో పోషించాల్సి ఉంటుంది. ఇది కేవలం రాజకీయ థ్రిల్లర్ కాదు. కార్తికేయన్ పేలుడు జరిగిన ప్రదేశాన్ని సందర్శించే క్షణం ఉంటుంది. అక్కడ శరీరం



అయితే కనిపించ లేదు. ఎండిన రక్తానికి సంబంధించిన పెద్ద గుర్తు మాత్రమే ఉంటుంది. ఒకరిని కోల్పోవడం.. అసలు వీడ్కోలు చెప్పే వీలు కూడా లేని ఘటన ఎంతగానో కదిలిస్తుంటుంది. ఈ సిరీస్‌లో ఎస్పీ అమిత్ వర్మగా సాహిల్ వైద్, డిఎస్పీ రగోత్తమన్‌గా భగవతి పెరుమాళ్, డిఐజి అమోద్ కాంత్‌గా డానిష్ ఇక్బాల్, డిఐజి రాధావినోద్ రాజుగా గిరీష్ శర్మ, మరియు ఎన్ఎస్జి కెప్టెన్ రవీంద్రన్‌గా విద్యుత్ గార్గ్. ఈ సిరీస్‌లో షఫీక్ ముస్తఫా, అంజనా బాలాజీ, బి. సాయి దినేష్, శ్రుతి జయన్, గౌరీ మీనన్ కూడా కీలక పాత్రల్లో నటించారు. 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్' సిరీస్ జూలై 4న సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

# పవన్ షూటింగ్ స్పాట్‌లోకి చిరు ప్రత్యక్షం



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా గడుపు తున్నారు. ప్రస్తుతం పవన్ చేస్తున్న ఈ సినిమాలు ఎప్పుడో విడుదల కావాలి. కాని ఆయన రాజకీయ పనుల వలన డిలే అవుతూ వచ్చాయి. ఇప్పటికే హరి హర వీరమల్లు చిత్ర షూటింగ్ పూర్తి చేయగా,ఈ మూవీని జూలై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పవన్ నటిస్తున్న మరో చిత్రం ఓజీ షూటింగ్ కూడా పూర్తైందని తెలుస్తుంది. సుజీత్ దర్శకత్వంలో యాక్షన్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్‌లో మూవీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. ఇక పవన్ ఖాతాలో ఉన్న మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నట్టు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. అయితే ఈ మూవీ సెట్‌కి మెగాస్టార్ చిరంజీవి రావడంతో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం రోజు ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టిన చిరంజీవి చిత్రీకరణను దగ్గరుండి వీక్షించారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో బయటకు వచ్చింది. ఇందులో చిరు షూటింగ్ సీన్?ను చూస్తుండగా, పవన్ కళ్యాణ్ పక్కనే ఉండడం మనం చూడవచ్చు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా బ్రదర్స్ ఇద్దరు చాలా రోజుల తర్వాత కలిసి కనిపించడంతో ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇక ఈ చిత్రంలో రియల్ లైఫ్ సీన్‌ని హరీష్ ఎ÷-లాన్ చేసినట్టు సమాచారం. పవన్ కల్యాణ్? ఆ మధ్య ఓ సందర్భంలో కారు రూఫ్?పై కూర్చొని ప్రయాణించడం మనం చూశాం. ఆయన కారు టాప్?పై కూర్చొని వెళు తుండగా, కారుకు ఇరువైపులా సెక్యూరిటీ, వెనకాల బైకులపై అభిమానులు వెళ్లారు. ఈ వీడియో అప్పట్లో సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. ఇప్పుడు ఈ సీన్‌ని రీ క్రియేట్ చేసి సినిమాలో పెట్టనున్నాడట హరీష్ శంకర్. ఒకవేళ ఈ సీన్ సినిమాలో ఉంటే, థియేటర్లలో ఫుల్ విజిల్స్ పడడం పక్కా అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609